శుభోదయం
ఆదివారం - 16- మార్చి - 2025

# మంగపేట మండలంలో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలంలో వాడగూడెం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు వాసం కృష్ణ మూర్తి కుమారుడైన వాసం చరణ్ (16 ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అలాగే కొత్తమల్లూర్ గ్రామనీకి చెందిన గ్రామ మహిళా అధ్యక్షులు పెనుగుర్తి సరిత వాళ్ళ మేనమామ పుణ్యం గోవర్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, అదేవిధంగా కమలాపురం గ్రామమానికి చెందిన తలపనేని పద్మారావు, తిరుమల రావు ల తండ్రిగారైన తలపనేని రాఘవయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు అదే విధంగా బాలన్నగూడెం గ్రామనీకి చెందిన దన్నూరి సాయి రోడ్డు ప్రమాదం లో ఇటీవలే మృతి చెందగా వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వీరితో పాటు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా మాజీ గ్రంధాలయం మాజీ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ , పి ఎ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, కర్రీ శ్యాంబాబు, కూర్బన్అలీ,కొమరం రాంమూర్తి ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య , చల్లగురుగుల తిరుపతి, చిలకమర్రి రాజేందర్, గాదె శ్రీనివాస్ చారి, మాలికంఠ శంకర్,, పూజారి శ్రీను, దంతానపల్లి నరేందర్, నర్సింహాలు, కుదురుపాక చిట్టిబాబు,యాలవర్తి శ్రీనివాస్,సయ్యద్ హుసేన్, ఎండి కౌసర్ పాషా, పొద వెంకట్రావు, ముళ్ళపూడి వాసు, సత్యనారాయణ, పాలేటి శ్రీహరి, పి శ్రీను, మువ్వా రాము, ఎస్ .,సాయి, పి , తేజ, రాయసాహెబ్, మంచర్ల నాగేందర్,నాగేశ్వరరావు గుడిసేవచికుర్తి సుధాకర్గంగుల శ్రీనివాస్,తడెల ధర్మ,పంజల సంత్యం గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పుల్లారావు, పండా శ్రీనివాస్, తుక్కని శ్రీనివాస్, యాగ్గడి అర్జున్ ,మునిగాల సాంబులు, పొదేం రాంబాబు,సోషల్ మీడియా వారియర్స్ నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రీ శ్రీను, గౌని రమేష్, మునిగాల నరేష్, పూజారి సతీష్ ,గుడివాడ శ్రీహరి, తదితరులు పాలుగోన్నారు.

# యడ్లపల్లికి నూతన స్వగృహ నిర్మాణానికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రాజుపేట గ్రామనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల ఉపాధ్యక్షులు ఎడ్లపల్లి నర్సింహారావు ఇటీవలే నూతనంగా స్వగృహన్ని నిర్మించుకున్నారు ఈ వేడుకకు ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుని ఆహ్వానించారు వారు అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోవడంతో శనివారం రాజుపేట లోని వారి స్వగృహానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై నూతన గృహ నిర్మాణ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా మాజీ గ్రంధాలయం మాజీ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, కర్రీ శ్యాంబాబు,కొమరం రాంమూర్తి ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య , చల్లగురుగుల తిరుపతి, చిలకమర్రి రాజేందర్, గాదె శ్రీనివాస్ చారి, మాలికంఠ శంకర్,, పూజారి శ్రీను, దంతానపల్లి నరేందర్, నర్సింహాలు, కుదురుపాక చిట్టిబాబు,యాలవర్తి శ్రీనివాస్,సయ్యద్ హుసేన్, కౌసర్ పాషా, పొద వెంకట్రావు, ముళ్ళపూడి వాసు, సత్యనారాయణ, పాలేటి శ్రీహరి, శ్రీను, మువ్వా రాము, ,సాయి, తేజ, రాయసాహెబ్, మంచర్ల నాగేందర్ , గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పుల్లారావు, పండా శ్రీనివాస్, తుక్కని శ్రీనివాస్, యాగ్గడి అర్జున్ ,మునిగాల సాంబులు, పొదేం రాంబాబు,సోషల్ మీడియా వారియర్స్ నిమ్మగడ్డ ప్రవీణ్, కర్రీ శ్రీను, గౌని రమేష్, మునిగాల నరేష్, పూజారి సతీష్ ,గుడివాడ శ్రీహరి, తదితరులు పాలుగోన్నారు.

# కాళోజి గ్రంధాలయం ప్రారంభించిన తెలంగాణ కన్వీనర్ కవితా రెడ్డి



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో జెడి లక్ష్మినారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి కవిత రెడ్డి చేతుల మీదుగా గ్రంథాలయం ఓపెన్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన యువకుడు, విద్యావేత్త, నిత్య ప్రజా సమస్య లపైన పోరాడే యువకుడు దుర్గం రాజ్ కుమార్ మరియు బుట్టాయిగూడెం యువతీ, యువకులు, గ్రామ ప్రజలు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కవిత రెడ్డి మాట్లాడుతూ... జేడీ లక్ష్మినారాయణ ఫౌండేషన్ అనేది పేద ప్రజల కోసం ప్రజలకు ఎన్ని సమస్యలు వున్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో గానీ మండలం లో గానీ ఎక్కడైనా ఫౌండేషన్ పేదలకు ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద పిల్లల చదువులకు ఎంత ఖర్చు అయినా ఫౌండేషన్ భారయిస్తుందని డాక్టర్ అంబేద్కర్ చెప్పినట్లు అక్షరం చాలా విలువైనది అని నేటి బాలలు దేశ పౌరులు అని అన్నారు. ఇక్కడ గ్రంథాలయంలో కావాల్సిన అన్ని రకాల సాహిత్యం ఇచ్చినారు. అదే విధంగా బుట్టాయిగూడెం గ్రామ యువ నాయకుడు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయిగూడెం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఈ గ్రంథాలయం పోలీస్ శాఖ ఫండ్స్ నుండి కట్టించడం జరిగిందని, ఈ గ్రంథాలయం నిర్మించిన నుండి ఇప్పటి ఎవరు పట్టించుకోలేదని, ప్రస్తుతం ఫౌండేషన్ గ్రంథాలయాన్ని ఓపెన్ చేసి, గ్రంథాలయానికి కావాల్సిన పాఠ్య పుస్తకాలు అందజేయడం చాలా సంతోషం, ఇక్కడ యువతీ, యువకులు అలాగే కన్నాయిగూడెం మండల నిరుద్యోగులు ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని పై చదువులు చదివి ఈ సమాజానికి ఉపయోగ పడాలని తెలియజేస్తూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అలాగే స్థానిక మంత్రి గారు శ్రద్ధ తీసుకొని గ్రంథాలయానికి కావాలిసిన మెటీరియల్, గ్రంథాలయం మైనర్ రిపేర్ అలాగే గ్రంథాలయానికి కావాల్సిన పుస్తకాలు ఏర్పాటు చేస్తూ గ్రంథాలయంలో ఈ గ్రామానికి చెందిన ఒక నిరుద్యోగిని కేటాయిస్తూ... వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ మండలంలో యువతీ, యువకులు పెద్ద చదులు చదివి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ఇట్టి గ్రంథాలయ ఓపెనింగ్ కార్యక్రమం మండలంలోని యువతీ, యువకులు, గ్రామం లోని ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ గారు, కుమ్మరి వెంకట్, కావేరి నరసింహారావు, జనగాం దశంకరరావు, సునార్కని మల్లేష్, జనకం సమ్మయ్య, కుమ్మరి కోటేష్, దుర్గం రవి, చిలుముల రాంబాబు, చిలుముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కొరతను నివారించాలి పంచాయతీ కార్యదర్శికి సిపిఎం వినతి పత్రం




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నందున నీటి కొరత ఏర్పడుచున్నదని గ్రామంలోని వివిధ వార్డులలో నీటి కొరత తీవ్రంగా ఉండటంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడే ఈ రకంగా ఉంటే రాబోయే ఏప్రిల్,మే నెలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి గ్రామంలో ఉన్న మంచినీటి కొరతను నివారించేందుకు తక్షణమే స్పందించాలని సమస్యలకు పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం గ్రామ శాఖ కార్యదర్శి పలుసం స్వామి సహాయ కార్యదర్శి తుమ్మల నరసింహ రెడ్డి సిఐటియు జిల్లా నాయకులు రాధారపు మల్లేశం సల్ల ఐలయ్య పలుసం మచ్చగిరి వట్టిపల్లి రాజు సల్ల రాజయ్య పలుసం చంద్రమౌళి యాస శంకర్ రెడ్డి పావిరాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకొండి : సిపిఎం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని డబ్బు మద్యం కులబలానికి లోనుకాకుండా ప్రజలే స్వచ్ఛందంగా వాటన్నిటిని అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామిలు అన్నారు.శనివారం మండల పరిధిలోని వరకట్పల్లి గ్రామానికి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఓటర్ చైతన్యంపై నిర్వహిస్తున్న కళాయాత్ర చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే వారు కాకుండా విచ్చలవిడి డబ్బులు మద్యం పంపిణీ చేసి ప్రజాప్రతినిధులుగా గెలిచేందుకు అనేకమంది ముందుకు వస్తున్నారని వారందరి పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరంతరం ప్రజల్లో ఉండే ప్రజా నాయకులను ఎన్నుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ధన,కుల రాజకీయాలను ఎదిరించాలని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, మరియు ప్రతిపక్షం ఒకరినొకరు తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారన్నారు గ్రామాల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రజాప్రతినిధులు లేక నిధులు రాక గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే వారికి ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు. మార్చి నెలలోనే విపరీతమైన ఎండల తీవ్రత పెరిగి భూగర్భ జలాలు అడుగంటుతూ తాగు,సాగునీరు దొరకలేని పరిస్థితులు గ్రామాల్లో ఏర్పడుతున్నాయని వెంటనే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటి సభ్యులు భీమన బోయిన జంగయ్య,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి చేగూరి నరసింహ,రొండి మల్లేశం, చేకూరి రాములు,రొండి రాములు, ప్రజానాట్యమండలి కళాకారులు శ్రీ కృష్ణ, భూపతి రాములు, సంపత్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య పరీక్షలు




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : పరకాల పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలకు తెలియచేయునది ఏమనగాఆదివారం 16/03/2025 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకులేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 130 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి డిజిటల్ హెల్త్ కార్డులు అందజేయడం జరుగుతుంది.కావున లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ మీయొక్క ఆధారకార్డు లేబర్ కార్డు తీసుకొని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల (పోలీసు స్టేషను ఎదురుగా) నందు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకుని డిజిటల్ హెల్త్ స్క్రీనింగ్ కార్డు తీసుకెళ్లగలరు గమనిక : మీకు లేబర్ కార్డు ఉండి సమయానికి అందుబాటులో లేకపోతే మీ ఆధార్ కార్డు ద్వారా కూడా ఈ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేపించుంకోవచ్చు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్) : శనివారం భూపాలపల్లి మండలం, గుర్రంపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రేరరణ కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతకం చేసిన ప్రేరరణ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరిక్షలంటే బయపడొద్దని, బాగా వ్రాయాలని మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధోశక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న 10 వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. సబ్జెక్టులల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరిక్షలంటే బయ పడొద్దని వత్తిడిని జయించాలని అపుడే



విజయం వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంఈఓ లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ....



స్టేట్ బ్యూరో కె రామారావు (శుభోదయం న్యూస్) : ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీధర్ శుక్రవారం రాత్రి రోడ్డుప్రమాదంలో గాయపడగా హనుమకొండలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందున్న కాకాని శ్రీధర్ ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందివ్వాలని వైద్యులను కోరారు.అనంతరం ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట దామెర వైస్ ఎంపీపీ జాకీర్ అలీ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పర్యటించిన వివరాలు



తెలంగాణ స్టేట్ బ్యూరో కే రామారావు ( శుభోదయం న్యూస్): సంగెం మండలం నార్లవాయి గ్రామ వాస్తవ్యులు సింగిరెడ్డి పరమేశ్వర్ గారి కూతురు వివాహానికి వారి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు గారితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. మొండ్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక శ్రీనివాస్ గారు ఇటీవల యాక్సిడెంట్ జరిగి విశ్రాంతిలో ఉన్న వారిని తన ఇంటికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు మండల గ్రామ నాయకులతో కలిసి వెళ్ళి ఆరోగ్యం గురించి తెలుసుకొని ఇనగాల చారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయాన్ని అందించారు.



ఆత్మకూరు గ్రామ వాస్తవ్యులు పరికిరాల అరవింద్ కూతురు వివాహానికి స్వగృహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల సాంబ రెడ్డి కుమారుని మార్చి 10వ తేదీన జరిగిన వివాహానికి రానందున ఈరోజు వారి స్వగృహానికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఎల్ఆర్ఎస్ రుసుము 25% తగ్గింపు




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): ఎల్ఆర్ఎస్ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గొప్ప అవకాశాన్ని ప్రకటించడం జరిగిందని బీర్కూరు మండలం ప్రత్యేక అధికారి ఎంపిడిఓ భాను ప్రకాష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అందరు పాత్రిక కు అప్లై చేసుకున్న వారు మొత్తం రూపాయలు చెల్లిస్తే 25% రాయితీ ప్రభుత్వం ప్రకటించడం జరిగింది, చివరి తేదీ 31/ 3/ 2025 వరకు రూపాయలు చెల్లించి, ఈ అవకాశాన్ని పొందగలరని మనవి, భాను ప్రకాష్ ఎంపీడీవో తెలపడం జరిగింది.

# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి యువతకు ఉద్యోగ అవకాశాలు



తెలంగాణ స్టేట్ కడిదల రామారావు ( శుభోదయం న్యూస్): యువత మహిళలు స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద,వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారుమహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్ పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు.టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చర్చించారుఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీ లు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.



## కక్కిరేణిలో సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### 18 డిమాండ్లతో గ్రామ సమస్యలపై కరపత్రం తీసిన సిపిఎం



రామన్నపేట, శుభోదయం న్యూస్ మార్చి15 : రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం రోజు సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర పోస్టర్ మరియు గ్రామ సమస్యలపై తీసిన కరపత్రాన్న లో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రజా చైతన్య పాదయాత్ర బృందం సభ్యులు.వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ కక్కిరేణి గ్రామంలో అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వ, అధికారులు విఫలమయ్యారని, నలదిక్కుల రోడ్లు ఉన్న బీటీ రోడ్లు లేవని,బస్సు రావాలన్నా రోడ్డు బాలేదని కారణాలు వెతుకుతూ ఇన్ని రోజులు కాలయాపన చేశారని,4 అంగన్వాడి కేంద్రాలకు మరియు మహిళా సంఘం,పోస్ట్ ఆఫీస్ కు స్థలము, భవనాలు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని,అలాగే కోటి 90 లక్షలతో నిర్మించిన బ్రిడ్జి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ప్రారంభించలేదని,గంగాదేవి గుడి వద్ద బ్రిడ్జికి అదనపు ఖానా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాగే కక్కిరేణి,రంగమ్మ గూడెం మధ్య ఈదులగుపై కల్వర్టు కోసం గుణాలు వేసి వదిలేశారనీ, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ మెట్లు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలపై అర్జీ పెట్టే విధంగా గ్రామపంచాయతీ ముందు ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటుకు కృషి చేయాలని స్పెషల్ అధికారులు కోరారు. ఈనెల 23 నుండి 28 వరకు 24 గ్రామాలు 132 కిలోమీటర్లు ఆరు రోజులపాటు నిర్వహించే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో అన్ని వర్గాల మహిళలు,కార్మిక,కర్షక యువజన,విద్యార్థి ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య,చింతల నరేందర్,నడిగోటి శీను, ఉపాధి కూలీలు యాదమ్మ , ధనమ్మ,రేణుక,జయమ్మ , పద్మ,నిర్మల,మంగమ్మ , కేతమ్మ,అండాలు,భార్గవి రాధ,మంజుల,అంజమ్మ , మల్లమ్మ,పోచమ్మ , లక్ష్మమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల కేంద్రం లోని

### సుభాష్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేసిన బి ఆర్ ఎస్ వి



రామన్నపేట, శుభోదయం న్యూస్ మార్చి 15 : తెలంగాణ శాసనసభ నుండి మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి అని మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వాటిని వెనకకు తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్, యాదవ్,మాజీ బి అర్ ఎస్ వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చినపాక రమేష్, సీనియర్ నాయకులు ఆవుల సత్తయ్య, మహేందర్ రెడ్డి,చింటూ, భగవంతం,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

## సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు

రామన్నపేట, శుభోదయం న్యూస్ మార్చ్ 15 : ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పియం శ్రీ మొబైల్ సెంటర్స్ మరియు నూతన జాతీయ విద్యా విధానంను తక్షణమే ఉప సంహరించు కోరాలని సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామన్నపేట ఐసీడీఎస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్ కు అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ కు గత ప్రస్తుత ప్రభుత్వ హామీలు కోర్టు తీర్పులు గ్రాడ్యూటీ, పర్మినెంట్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రయివేటీకరణలో భాగంగా పీఎం శ్రీ మొబైల్స్ అంగన్వాడి కేంద్రలని, నూతన జాతీయ విద్యా విదానం చట్టం తెచ్చింది. వీటి అమలులో భాగంగా పీఎం శ్రీ పథకాన్ని 28 జిల్లాల్లో 58కేంద్రాలను పేస్-1కింద ప్రారంభిస్తామని విద్యా శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఇది అమలు జరిగితే ఐసీడీఎస్ స్వతంత్రంగా ఉండదు. ఐసీడీఎస్ మూపడే పరిస్థితి వస్తుంది.వీటితో పాటు అంగన్వాడిల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 17,18 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే 48గంటల ధర్నా,వంటా వార్పు కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,సీఐటీయ నాయకులు నకిరేకంటి రాము,అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత,సువర్ణ,వి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సభ్యసమాజం సిగ్గుపడేలా సిఎం రేవంత్ రెడ్డి మాటలు

## పోలిటికల్ మెచ్యూరిటి లేకనే "మార్చరీ" వ్యాఖ్యలు

### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్ - తిరు,(శుభోదయం న్యూస్) సభ్య సమాజంసిగ్గుపడెలా సిఎం రేవంత్ రెడ్డి మాటలు, పోలిటికల్ మెచ్యూరిటి లేకనే మార్చరీ వ్యాఖ్యలు మాట్లాడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్టేషన్లో సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి సభ్య సమాజం తలదించుకునేలా కేసీఆర్ మాట్లాడిన తీరును ఖండిస్తున్నామన్నారు.మాజీ సిఎం కేసీఆర్ గారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజం క్షమించరు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రత లకు విఘాతం కలిగించేలా మాట్లాడటం దారుణం అన్నారు. రక్తపు చుక్కలు నేలకు రాలకుండా తెలంగాణ రాష్ట్రం సాధించిన వాళ్లమని రెవంత్ రెడ్డి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఆర్టీఐ కమిషనర్ ల నియామకం పట్లా ఇంతా నిర్లక్ష్యమా...?

## ధ్వజమెత్తిన ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్



రామన్నపేట, శుభోదయం న్యూస్, మార్చ్ 15 : సమాచార హక్కు చట్టం అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్ మండిపడ్డారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం కోసమే ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి తెచ్చుకున్న చట్టమే ఈ సమాచార హక్కు చట్టం. ఈ చట్టం 2005 లో అమలులోకి వచ్చిందన్నారు. స హ చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు అయిన కూడా సరిగ్గా అమలు కాకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం అనే పదాలకి విలువ లేకుండా చేస్తూ, నిర్లక్ష్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకి అవగాహన కల్పించే విషయంలో విఫలం చెందారన్నారు. ప్రాథమికంగా ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార బోర్డు ఏర్పాటు విషయం మొదలుకొని, అందులో పొందుపరిచే విషయాల వరకు చాలా చోట్ల వైఫల్యాలు దర్శనమిస్తున్నాయి. ఎక్కడో కొన్ని చోట్ల సమాచార బోర్డు ఏర్పాటు చేసిన సరైన, ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్ వరకు ఎప్పుడో అక్కడ విధులు నిర్వహించి వెళ్ళిన వారి పేర్లే దర్శనమివ్వడం విడ్డూరం. ఈ చట్టం మీద ఏదో కొద్ది మందికి అవగాహన ఉండి ఏదైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న కూడా చేసిన అవినీతి అక్రమాల ఎక్కడ బయట పడతాయో అనే భయంతో మా దగ్గర సమాచారం లేదని, ఇవ్వకూడదని, డొంకతిరుగుడు సమాధానాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసే అధికారులే ఎక్కువ ఉన్నారు. కొన్ని చోట్ల అధికారులు పేరుకు మాత్రమే పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలెట్ అధికారి గా ఉన్నామా అంటే ఉన్నాము అనే ధోరణిలో బోర్డులకే అంకితమయ్యారు.సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల లోపు సమాచారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. స హ చట్టం విషయంలో చాలా మంది అధికారులకే అవగాహన లేదని, చట్టం ప్రకారం ఏ సెక్షన్లు ఏమి తెలియపరుస్తున్నాయో సరిగ్గా చూడకముందే, తెలుసుకోక ముందే డొంక తిరుగుడు సమాధానాలు పంపడం విడ్డూరమన్నారు. అన్నీ జిల్లాలలో జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారు. కానీ అన్ని చోట్లా పేరుకు మాత్రమే కమిటీ లు పేపర్లు, ఆర్డర్ లకి, జీవో లకి మాత్రమే పరిమితం అయ్యాయి. ఎక్కడ కూడా సరైన విధానంగా అమలు జరగక పోవడం సిగ్గుచేటన్నారు.

### కమిషన్ల నియామకం

సమాచార హక్కు చట్టం అమలు విధానంలో కేంద్రంలో, రాష్ట్రంలో కమిషన్ ఏర్పాటు చట్టంలోని 12,15 నిబంధనల ప్రకారమే ఏర్పాటు కావాల్సిన కమీషనర్ ల నియామకం చేపట్టకపోవడం ఎంత విడ్డూరమో అర్థమవుతుందన్నారు.

### జరిమానాలు,శిక్షలు

పౌరులు ఇచ్చిన దరఖాస్తును తీసుకోవడానికి నిరాకరించిన, ఎక్కువ దరఖాస్తు రుసుము కోరిన, అసంపూర్తి సమాచారం ఇచ్చిన, తప్పుడు సమాచారం ఇచ్చిన సమాచారం ఉన్న రికార్డులు, ఫైల్స్, దరఖాస్తును గాని ధ్వంసం చేసిదేనిన, సమాచారం ఇవ్వకుండా అడ్డుకున్న సమాచార హక్కు చట్టం ప్రకారం నేరాలు గా పరిగణిస్తారు. వీటిలో ఏ చర్యకు పాల్పడిన స హా చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం రోజుకు రూ.250/- నుండి గరిష్ఠంగా రూ.25000/- రూపాయల వరకు జరిమానా విధిస్తారు. దరఖాస్తు దారుడు మొదటి అప్పీల్, రెండవ అప్పీల్ చేసిన కావాలని అధికారులు ఉల్లంఘన చర్యలకి పాల్పడితే చట్టంలోని సెక్షన్ 20(2) ప్రకారం క్రమ శిక్షణ చర్యలు చేపడతారు. దరఖాస్తు దారుడు సమాచారం కోరిన సమయంలో ఏదైనా ఆర్థిక పరమైన నష్టాలు వేస్తే సెక్షన్ 19(8) ప్రకారం కమిషన్ ముందు అన్ని ఆధారాలతో సమర్పిస్తే, ఆ నష్టపరిహారం మంజూరు చేస్తారు. స హ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం కమిషన్ జారీ చేసిన ఆదేశాలపై దావా వేయరాదు, ఏ న్యాయ స్థానాలు కూడా విచారణ చేపట్టారాదు, ప్రశ్నించకూడదు. అదేవిధంగా సెక్షన్ 21 ప్రకారం దరఖాస్తుదారుడిపై ఎలాంటి దావాలు, న్యాయ విచారణ, చట్టపరమైన చర్యలు తీసుకోకూడదు.

### దరఖాస్తు గోప్యత

దరఖాస్తుదారుడు కావలసిన సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న పేరు, చిరునామా, తదితర వివరాలు గోప్యంగా ఉంచాలి, కాదని దరఖాస్తు దారుడు పేరు, చిరునామా, తదితర వివరాలు నిర్లక్ష్యంగా, ఉద్దేశ పూర్వకంగా బయట పెడితే సంబంధిత అధికారులకు మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ.50000/- రూపాయల జరిమానా విధిస్తారు.సమాచార హక్కు చట్టం -2005 సరైన అమలు విధానంలో కృషి చేస్తున్న ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం సంస్థ ముందుండి నడుస్తుందని, సంస్థ నందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో నూతన కమిటీల నియామకలు చేపట్టినట్లు సంస్థ చైర్మన్ బత్తుల గణేష్ తెలిపారు. చట్టం విషయంలో గాని, అవగాహన విషయంలో గాని, కమిటీల ఏర్పాటు ప్రక్రియ విషయంలో 9951133858 ను సంప్రదించాలని కోరారు. రానున్న రోజుల్లో సమాచార హక్కు చట్టం-2005 పై విస్తృత పోరాటం చేస్తూ, ప్రజలందరికీ అవగాహనా కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేయుటకు ప్రణాళిక రూపొందించినట్లు, ఈ అవినీతి నిర్మూలన, అవగాహన కార్యక్రమాలకి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండలం ఎర్రమన్నుకుచ్చ కు చెందిన సిత్తరి బాలకృష్ణ 28 సంవత్సరాలు స్క్రాప్ బిజినెస్ చేసుకుంటూ జీవిస్తాడు. బిజినెస్ మంచిగా నడపడానికి గత కొన్ని రోజుల నుండి బాలకృష్ణ అప్పులు చేయగా అప్పుల భారం అధికమై అప్పులు చెల్లించలేక జీవితంపై విరక్తి చెంది రామలింగం భావి వద్ద వేపచెట్టుకు ఉరి వేసుకున్నాడని, ఇట్టి విషయమై బాలకృష్ణ తండ్రి అయిన కాశిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపినారు.

## రోడ్డు ప్రమాదంలో మేరుగు కుమారస్వామి గౌడ్ దుర్మరణం

### బాదితునికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, జిల్లా నాయకులు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయంన్యూస్)అంతర్గాం మండలం శనివారం రోజున మేరుగు కుమారస్వామి తండ్రి పెద్ద మల్లయ్య వయస్సు (42) పెద్దంపేట గ్రామ నివాసి, యదివిదిగా ఉద్యోగ నిమిత్తం పాలకుర్తి మండలం వెళుతుండగా ఉ,10.30 గంటల సుమారు బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్ దాటుతున్న సమయంలో లారీ ఓవర్ స్పీడ్ తో గుద్ది వేయడం ద్వారానే బైక్, హెల్మెట్ పగిలి,తల చిట్లిపోయి చనిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తుందని, ఇలా చూస్తూ పోతే ఇంకా చాలా ప్రాణాలు గాలిలో కలిసిపోయే అవకాశం ఉందని,వెంటనే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి మట్టి, బూడిద, ఇసుక వాహనాల ఓవర్ స్పీడ్ నియంత్రించే ఏర్పాటు చేయాలని, అక్రమ దందాలను అరికట్టాలని దుయ్యబట్టారు, లేనిచో ప్రభుత్వ ఆఫీసుల ముందు ప్రజా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.



## నీల పంపును

### మరమ్మత్తు చేపించడంలో అధికారుల నిర్లక్ష్యం తగదు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):కొత్త మల్లూరు గ్రామం పంచాయతీ కొత్త మల్లూరు రిపేర్ కి నోచుకోని మంచి నీళ్ల పంపు పంపు పాడై ఆరు నెలలు గడుస్తున్నా పట్టించుకోని పంచాయితీ అధికారి మరియు, సిబ్బంది మంచినీళ్లు లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా అసలు పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా అలసత్వం మాని మరమ్మతు చేయించి గ్రామ ప్రజల నీటి సమస్యను తీర్చాలని కొత్త మల్లూరు గ్రామవాసి డిమాండ్ చేశారు

## నర్సరీలో పనిచేస్తున్న మహిళ కాంట్రాక్టు కార్మికులకు

## జీవో ప్రకారం వేతనాలను ఇవ్వాలని డిమాండ్

### తెలంగాణ కాంట్రాక్ట్

### కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులు సరైన వేతనాలు లేక చాలీచాలని జీతాలతో శ్రమ దోపిడీకి గురవుతూ కాలం వెల్లదీస్తున్న పచ్చదనం పరిశుభ్రతగా కాలుష్యం నివారించేందుకు పచ్చని పూలు మొక్కలు చెట్లు మొక్కలను సాగు చేస్తూ పర్యావరణానికి యుగాంతం కలగకుండా నిత్యం రోజువారీగా మొక్కలను పరిరక్షిస్తూ పాటుపడుతున్న ఈ మహిళా కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా చిన్న చూపు చూస్తున్నది. నిత్య అవసరాలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ మరియు పిల్లల చదువుల ఫీజులు కట్టలేక ఇబ్బందులు. పడుతున్నారని మద్దెల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడీకి గురవుతున్న మహిళా కార్మికుల పట్ల తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం పక్షాన సింగరేణి యాజమాన్యం మరియు. కాంగ్రెస్ పార్టీ పెద్దల తీసుకువెళ్లగా తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దృష్టికి పలుమార్లు సమస్యలను తీసుకువెళ్లడం జరిగింది. దీనితో సింగరేణి సంస్థ సీ అండ్. ఎండి. బలరాం నాయక్ అధికారులతో చర్చించి జీవో ప్రకారం వేతనాలు అందించనున్నామని జీవో విడుదల చేసినప్పటికీ ఆ యొక్క జీవో సర్క్యులర్ ఇంతవరకు అమలుకు నోచుకోవడం లేదు. కావున ఇప్పటికైనా విడుదల చేసిన జీవో సర్క్యులర్ ను సింగరేణి వ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాము.

## తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీలో చేరికలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ (టి ఆర్ ఎస్ డి)పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డా,వాసనపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గ డీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. శంకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ (టీ.ఆర్.ఎస్. డి) చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీని ఆదరించి పార్టీలో పని పనిచేయుటకు ఉత్సాహవంతులైనా యువకులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . వారిని స్వాగతిస్తున్నామని అలాగే ఈరోజుప్రెస్ క్లబ్ లో టిఆర్ఎస్ డి పార్టీలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా నీలం బిక్షపతి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా శెనిగరపు శివ క్రిష్ణ నునియమించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు ఆనంద్ బాబు మాట్లాడుతూ పార్టీలో కొత్తగా నియమితులైన వారికి స్వాగతం పలుకుతూ టిఆర్ఎస్ డి పార్టీని విస్తృతంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లి ఎక్కువ సంఖ్యలో జన సమీకరణ చేయడంలో కష్టపడి శ్రమించాలని కోరారు. అలాగే ఇకముందు కూడా అన్ని విభాగాలకు సంబంధించి కమిటీలు వేయడం జరుగుతుందని ఉత్సాహవంతులు ఎవరున్నా టిఆర్ఎస్ డీలో కి రావాలని పిలుపునిచ్చారు అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన పార్టీలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో నాయకులు టిఆర్ఎస్ డి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదునూరి నర్సింగ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోడేటి స్వరూపశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం శ్రీనివాస్, చిలుముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా - శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అసహనం.



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ )ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల్లో శనివారం ఉదయం 10 గంటలకు జరగాల్సిన సర్వసభ్య సమావేశం పలుమార్లు వాయిదా పడటంపై ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని ఎంపీడీవో నాసర్ రెడ్డి పై తీవ్రంగా మండిపడ్డారు. ఎంపీడీవో హాజరు కాకుండా స్వచ్ఛభారత్ కు చైర్మన్ హొదాలో పాల్గొనడం దురుద్దేశ పూరితమని విమర్శించారు. మధ్యాహ్నం2 గంటల వరకు సమావేశం జరగకపోవడం దారుణమన్నారు. సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గుమ్మ పద్మజ, జడ్పిటిసి లతా బాయ్ ఇన్చార్జి ఎంపీడీవో ఎంపిటిసిలు అందరూ హాజరయ్యారు. సర్పంచులు కొంతమంది పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కానీ అధికారుల పైన ఎంపీడీవో పైన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. ఎంపీడీవో నాసర్ రెడ్డి దొడ్డి దారిన పారిపోయి వాయిదా వేయడము ఇది మంచి పద్ధతి కాదని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కార్యక్రమం జరిగిన శాసనసభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఎంపీడీవో నాసర్ రెడ్డి వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారని ఎంపీడీవో మీద మండిపడ్డారు . ఇది మంచి పద్ధతి కాదని విమర్శించారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారుల పైన ఎంపీడీవో పైన జిల్లా కలెక్టర్ కు జిల్లా పరిషత్ సీఈఓ కు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

## సింగరాయకొండ
## పంచాయతీ సెక్రటరీలు ఎంపీడీఓ జయమణికి వినతి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలానికి చెందిన పంచాయతీ సెక్రటరీలు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జయమణి కలిసి తమ సమస్యలను వినిపించారు.వారు ముఖ్యంగా తమపై ఉన్న పనిభారం (వర్క్ ప్రెషర్) తగ్గించాలని కోరుతూ రిఫరెండేషన్ అందజేశారు. రోజురోజుకీ పెరుగుతున్న విధి నిర్వహణ బాధ్యతల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నామని, విధులను సక్రమంగా నిర్వహించేందుకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని వారు అభ్యర్థించారు.ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీలు తమ సమస్యలను వివరించగా, ఎంపీడీఓ జయమణి వాటిపై సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్
## సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం మోపాడ్ బంగ్లా గ్రామపంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా మోపాడు చెరువు బంగ్లాను వేస్ట్ ఆఫ్ ప్లాస్టిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోరుబోయిన నరసింహారావు, మోపాడు చెరువు సిబ్బంది, మరియు టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

### ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం
## విద్యార్థుల రక్షణకు దిశా నిర్దేశం




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య శుభోదయం న్యూస్): కందుకూరు కోర్టు ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, కందుకూరు లోని వివేక డిగ్రీ కళాశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది కోటయ్య, 2012లో 18 సంవత్సరాల లోపు బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన ఫోక్సో చట్టం గురించి వివరించి, 2019లో మార్పులతో చట్టంలో మరింత కఠినమైన నిబంధనల ప్రవేశాన్ని గమనించారు. విద్యార్థులను నేరాలకు దూరంగా ఉంచి, యుక్త వయసులో చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులు సంపత్ ర్యాగింగ్, ఫోక్సో చట్టంలో ఏర్పడే దుష్పరిణామాలు మరియు విద్యార్థుల భవిష్యత్తుపై చూపించే ప్రభావాలను వివరించారు. న్యాయవాది పంతగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థి దశలో తాత్కాలిక సుఖాలపై ఆశపడకుండా కనీసం 25 సంవత్సరాలు చదువును కొనసాగితే, భవిష్యత్తులో విజయవంతమైన జీవితం సాధించవచ్చుని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో వివేకా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం, ఫోక్సో చట్టంపై సమగ్ర అవగాహన కల్పిస్తూ, విద్యార్థుల రక్షణకు, సమాజంలో భవిష్యత్తు మెరుగుపరచడానికి కీలకమైన సూచనలను అందించిందని పాల్గొన్న వారు తెలిపారు.

## మండల అభివృద్దే ఎమ్మెల్యే లక్ష్యం
## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



అనంతగిరి,మార్చి 15 (శుభోదయం న్యూస్): మండల సంక్షేమ,అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పని చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలలోని 20 గ్రామ పంచాయతీల మంజూరైన రూ.80 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసిడింగ్ కాఫీలను ఆయన నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతుందని అన్నారు.ఏడాది కాలంలోనే మండల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కే దక్కుతుందన్నారు. మండల ప్రజలు ఎప్పటికీ ఉత్తమ్ దంపతులకు రుణపడి ఉంటారని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు.గుత్తేదారు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గునుకుల గోపాల్ రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు,డా.ముత్తినేని కోటేశ్వరరావు,డేగ కొండయ్య,జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఆనుమంతుల వెంకటయ్య, జ్ఞానేందర్ రెడ్డి, వేదాంతరావు,వేణు, గద్దె రామారావు, చుండూరి సాంబశివరావు ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ అధికారుల పర్యవేక్షణ శూన్యం



అనంతగిరి, మార్చి 15 (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధిలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాల రాజీ పడకుండా భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని ఆదేశాలు జారీ చేశారు కానీ కొంతమంది కాంట్రాక్టర్లు అవి ఏమీ పట్టనట్లుగా భవన నిర్మాణం చేపట్టిన దగ్గర నుండి ప్రస్తుతం వరకు ఇసుక సిమెంటు కంకర వాడకంలో బాధ్యత రాహిత్యం లోపించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గ్రామపంచాయతీ భవనాన్ని కూల్చగా వచ్చిన పిల్లర్ రాడ్ లను నూతనంగా నిర్మిస్తున్న భవనానికి వాడినట్లు విమర్శలు చేస్తున్నారు ఇసుక బదులు రాతి పొడి క్వాలిటీ లేని సిమెంట్ వాడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి క్యూరింగ్ లేకుండా భవన నిర్మాణం చేస్తున్నారని దీని ద్వారా భవనం నాణ్యత కోల్పోయే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ సిబ్బందిని పనులు చేపిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు





సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువై గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కాంట్రాక్టర్ల కాసుల కోసం నాణ్యత పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీ భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించి గ్రామ భావితరాలకు ఉపయోగకరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు: రామారావుగ్రామపంచాయతీ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్నారు. ముందు తరాలకు ఉపయోగపడాల్సిన భవనం కూలి పోయే ప్రమాదం ఉంది. గ్రామ పంచాయతీ సిబ్బందిని భవన నిర్మాణానికి ఉపయోగిస్తున్నారు.సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

## వద్దబోయిన గోపి మృతి బాధాకరం
## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, మార్చి 15 (శుభోదయం న్యూస్): వద్దబోయిన గోపి మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన వద్దబోయిన గోపి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినాడు విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి, నెలకుర్తి హనుమంతరావు, కలకొండ బిక్షమయ్య, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించిన - డి ఎల్ పి ఓ రాజహుల్లా



జీలుగుమిల్లి: (శుభోదయం న్యూస్) : జీలుగుమిల్లి మండలంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "ప్లాస్టిక్‌ని నిరోధించండి - పర్యావరణాన్ని కాపాడండి" అనే నినాదాలతో అవగాహన కల్పించారు. ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగ దుష్ప్రభావాలపై చైతన్యం కలిగిస్తూ, స్వచ్ఛందంగా దీని వినియోగాన్ని తగ్గించేలా ప్రయత్నించాలి అని డిఎల్ పి ఓ రజహుల్లా సూచించారు. అనంతరం స్థానిక వ్యాపారస్తులకు షాప్ లకు వెళ్ళి ప్లాస్టిక్ రహిత జీవనశైలిని పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతగానో అవసరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం మరియు ప్లాస్టిక్ రహిత సమాజం పై అవగాహన పెంచే ప్రయత్నం చెయ్యాలని స్పష్టం చేశారు. అధికారులతో పాటు గ్రామస్థులు, వ్యాపారస్తులు కూడా ప్లాస్టిక్ తగ్గించేందుకు ముందుకు రావాలని సూచించారు. స్వచ్ఛతతో పాటు ప్లాస్టిక్ నిర్మూలనకు గ్రామస్థుల సహకారం ఎంతో అవసరమని డి ఎల్ పి ఓ రాజహుల్లా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఈ ఓ పి ఆర్ డి నిఖిల్, వెలుగు ఏపిఎం ఝాన్సీ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవమ్మ, పంచాయతీ కార్యదర్శి అశోక్, సర్పంచ్ చిర్రి జగదాంబ, వెలుగు సిబ్బంది గౌతమీ, వాసంతి, వీరంకి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## వెలిగండ్ల రెవెన్యూ శాఖలో అధికారులు వింత పోకడ



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్రావు, (శుభోదయం న్యూస్): రెవెన్యూ శాఖలో కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. రెవెన్యూ సేవల కోసం వచ్చే వారిని కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ముప్పుతిప్పలు పెడుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఫైళ్లను కాదని.. తమకు పై ప్రభుత్వం నుండి వచ్చే 'రెవెన్యూ' వాటిపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకే ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఆఫీస్ కి 10 గంటలకు రావలిసిన అధికారులు 12 గంటలకు, 2 గంటలకు వస్తున్నారు. వచ్చినా ఏ ఫైలు మీదా సంతకం చేయరు. రేపు, మర్నాడు అంటూ కాలయాపన చేస్తారు. ఆర్ఐ లాగిన్ లో ఉన్న ఇన్కం సర్టిఫికెట్లు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు ఇలా ఏవి జారీ చేయాలన్నా వారాల తరబడి జాప్యం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

## ఎస్సీ వర్గీకరణపై
## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి

**జిల్లా యూనిట్ కాకుండా రాష్ట్ర యూనిట్‌గా వర్గీకరణ అమలు చేయాలి - కోటి మాదిగ**



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు ఎస్సీ వర్గీకరణ ఉపసంఘ కమిటీ మెంబర్ డా. డోలా బాల వీరాంజనేయ స్వామి గారిని ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ శనివారం కలుసుకుని ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా కాకుండా, రాష్ట్ర యూనిట్‌గా జనాభా ప్రాతిపదికన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వర్గీకరణ విధానం అన్ని ఎస్సీ వర్గాలకు న్యాయం చేసేలా ఉండాలని కోటి మాదిగ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొండపి నియోజకవర్గ ఇంచార్జి రేణమాల మాధవ మాదిగ, కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి గౌడుపెరు కృష్ణ మాదిగ, మండల అధ్యక్షులు రావినూతల వెంకటేష్ మాదిగ, పొనుగోటి ఉదయ్ కుమార్ మాదిగ, సూరపోగు మోజేష్ మాదిగ, పాలు మాదిగ, ఉష రాజ్ మాదిగ, శ్రీను మాదిగ, నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపం అధిగమిద్దాం



రెంటచింతల,మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : శరీరం ఆరోగ్యంగా ఉంటూ పని చేయాలంటే పోషకాలు చాలా కీలకమని, పోషకాల సమతుల్యం లేకుంటే పలు అనారోగ్యాలు వెంటాడుతాయని స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం వైద్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రెంటచింతల లోని ఆంజనేయ మాన్యంలో గల ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో అయోడిన్ సర్వేలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. అయోడిన్ లోపంతో బాధపడే 9 మంది విద్యార్థులను గుర్తించి వారి శాంపిల్స్ జిల్లా ల్యాబ్ కు పంపనట్లు వైద్యులు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ లోపంతో ఉత్పన్నమయ్యే దుష్పరిణామాలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. కీలక పోషకాల లేమితో అనారోగ్యానికి గురయ్యే వారికి మందులు, సప్లిమెంట్లతో లోపాలను సరి చేయవచ్చన్నారు. అయితే కేవలం మందులపైనే ఆధారపడకుండా మెరుగైన జీవనశైలి, ఆహారంతో పోషకాహార లేమిని అధిగమించవచ్చన్నారు. అయోడిన్ లోపం జీర్ణ వ్యవస్థ నుంచి చర్మం వరకూ శరీర భాగాలు అన్నింటిని ప్రభావితం చేస్తుందన్నారు.జుట్టు ఊడిపోవడం, చర్మం పొడిబారటం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. అయోడిన్ లోపంతో బాధపడేవారు గుడ్లు, పాలు, చికెన్, బీఫ్ లివర్, అయోడైజ్డ్ టేబుల్ సాల్ట్ వంటి ఆహార పదార్థాలు తగినంతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోటేశ్వరావు, మౌనిక, మేరీ ప్రశాంతి, మార్తమ్మ, సౌభాగ్యవతి, మహేష్ బాబు, ఖాసిం షా తదితర ఆసుపత్రి సిబ్బందితో పాటు పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష అట్టలు-
## ఫైల్స్ పంపిణీ చేసిన పూర్వపు విద్యార్థి నాగ సుబ్బరాయుడు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల మండలం చాపిరేవుల గ్రామం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో స్కూలు విద్యా కమిటీ వైస్ చైర్మన్ బొల్లవరం.రాజు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు సమక్షంలో స్కూలు పూర్వ విద్యార్థి నాగ సుబ్బరాయుడు(ఆర్.టి.సి) విద్యార్థులకు అట్టలు మరియు ఫైల్స్ అందజేశారు.గురువుగారైన కీ శే శ్రీ కె.గనిమియా హిందీ పండిట్ జ్ఞాపకార్థం అందచేయడం చేయడం జరిగిందని తెలిపారు.టెన్త్ క్లాసు పరీక్షలు రాయబోయే 70 మంది పిల్లలకు పరీక్ష అట్టలు, సర్టిఫికెట్లు భద్రపరచు కొనుటకు ఫైల్స్ మరియు పదవ తరగతి తర్వాత పిల్లలు ఏం చేయాలి,ఏం చదవాలి, ఎలా ముందుకు పోవాలి అనే గైడెన్స్ సంబంధించిన ఒక బుక్ లేట్లను పదో తరగతి పిల్లలందరికీ ఇవ్వడమైనది. ఈ సందర్భంగాపాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ మెటీరియల్, ఫైల్స్ పిల్లలకు ఎంతో ఉపయోగపడతాయని దాతలు ఈ రకంగా ముందుకు రావడం శుభ పరిణామం అని, ఇంకా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయడానికి పూర్వవిద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంటి.రాజశేఖర్,జింకల.ప్రసాద్,మిద్దె.విజయ్ కుమార్ లు, స్థానిక నాయకులు జీవరత్నం , మరో పూర్వ విద్యార్థిని ద్వారకొండ చిన్న సుబ్బమ్మ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %చీ%. యుగంధర్ బాబు ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలో మరియు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. జిల్లా సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొని హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, %ణజ=దీ%, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

# రాయితీ పై వ్యవసాయ పనిముట్లు.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం రైతు సేవ కేంద్రాలో దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గోస్పాడు మండల వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు, పవర్ విడర్లు 50% సబ్సిడీతో అందించనున్నట్లు చెప్పారు. 2024 25 సంవత్సరానికి గాను రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సరిపడా చేసేందుకు నిధులు మంజూరైనట్లు జిల్లా నుండి రైతుసేవ కేంద్రాల వరకు వ్యవసాయ పనిముట్లు టార్గెట్ ఇవ్వడం అయినదని తెలిపారు. గత ఐదేళ్లుగా వ్యవసాయ శాఖ నుండి సబ్సిడీ ద్వారా పరికరాలు పొందని సన్నా, చిన్న కారు రైతులు అర్హులన్నారు .ఏపీ అగ్రో ద్వారా వివిధ కంపెనీల నుండి వ్యవసాయ యంత్రాలు పనిముట్లు రైతులకు సప్లై చేస్తున్నారు. ఆసక్తిగల రైతులు వినియోగించుకోవాలని ఏవో కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ని కలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్):గెజిట్ నోటిఫికేషన్'లో ఉన్న జాబితా ప్రకారం వరుస క్రమంలో పరిహారం అందజేయాలని గెజిట్'లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్యాకేజీ మంజూరు చేయాలని కోరడం ముంపు గ్రామాల పునరావాస కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలి అని అర్హత ఉండి సర్వేలో మిస్సింగ్ అయిన ఫ్యామిలీలను గెజిట్'లో చేర్చాలని 2996 గాను 2148 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకెజ్ మంజూరై మిగిలిన 848 పిడిఎఫ్ పెండింగ్ అవార్డులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ను కలిసి ఇంత పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ %ు% ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం తదితర విషయాల్లో పార్టీలకతీతంగా పక్షపాత ధోరణితో కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత వరుస క్రమంలో ఇవ్వాలని తమరి దివ్యసముఖమున కోరుతున్నామని సుంకేసుల గ్రామస్తులతో కలిసి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గారిని శనివారం కలవడం జరిగింది.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తొ ముంపు గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు నాయకులు



శుభోదయం న్యూస్, గుంటూరు జిల్లా: గుంటూరు స్వచ్ఛ భారత్ కార్య క్రమం లో పాల్గొన్న , కమీషనర్ పులి శ్రీనివాసరావు -ఎమ్మెల్సీ ఆలపాటి రాజా - కొమ్మాలపాటి శ్రీనివాసరావు మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రెసిడెంట్ కె ఎస్ ఆర్ - ఛైర్మన్ పావులూరి రమేష్ - ఎమ్మెల్యే గల్లా మాధవి , పుర ప్రముఖులు స్టూడెంట్స్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు పంపిణీ టిడిపి నాయకులు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు స్థానిక 28వ వార్డు బూత్ నెంబర్ 65 లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సభినేని కిషోర్ శ్రీదేవి కొట్ర జానకి రామయ్య షేక్ షాక పాల్గొనడం జరిగింది,

## జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జనసైనికులు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా:నల్లమోతు వారి పాలెం గ్రామంలో కర్లపాలెం మండలం జనసేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఏగురవేసిన ఉపముఖ్యమంత్రి కొండిదల పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియపరుస్తూ, నల్లమోతు వారి పాలెం గ్రామ జనసేన అధ్యక్షుడు గరిగంటి శ్రీనివాసరావు, సాగిని రాంబాబు, తాంర్ర రాధాకృష్ణ మూర్తి, కూటమి నాయకులు మాడా బుజ్జి బాబు, తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు సూరినేని మురళి కృష్ణ, తెలుగు దేశం పార్టీ నాయకులు మాడా శ్రీనివాసరావు, జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు తదితరులు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను శనివారం తనిఖీ చేసిన రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి జిల్లా స్పెషల్ ఆఫీసర్ కృతికా శుక్ల, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్.

# బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) వ్యవస్థాపకులు మహా పురుషులు-మాన్య శ్రీ కాన్సిరాం జయంతి వేడుకలు




శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: 91వ జయంతిని, పురస్కరించుకొని బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల పట్టణంలో మహాత్ముల సెంటర్ నందు, మాన్యశ్రీ కాన్షిరామ్ చిత్రపటానికి,పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ డాఎం గుదే రాజారావు జిల్లా అధ్యక్షులు కాగిత కోటశ్వరరావు,ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దం ఏలియా గారు పాలపర్తి సంతమ్మ మిండాల ఝాన్సీ వేపూరి జోసెఫ్ కో పూరి రాజారావు ఆనంద్, పద్మరాజు, తదితరులు పాల్గొన్నారు,డాఎం గడం ఏలియా మాట్లాడుతు,బహుజన సమాజ్ పార్టీ నిర్మాత మాన్య వార్ కాన్షి రామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు,1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు.కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు. భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు అని ఆయన అన్నారు.కాగిత కోటేశ్వర రావు మాట్లాడుతూరాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్.రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు అని కోనియాడారు.డాక్టర్ గుదే రాజారావు మాట్లడుతు,రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్దతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు. "ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు."ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు. సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు ఫూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి ఫూలే జీవిత చరి త్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికీ కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు.దళిత బహుజనుల విముక్తికి పరిష్కారం రాజ్యాధికారమేనని నమ్మాడు. లక్ష్య సాధనకు ఉద్యోగం ఆటంకంగా ఉందని భావించి సైంటిస్ట్ ఉద్యోగం వదిలేసాడు. కరపత్రాలు చేతబట్టుకుని పల్లెలవైపు నడిచాడు. కాన్షిరామ్ గారి రాజకీయ పోరాటానికి ఢిల్లీ వేదికయ్యింది. కాన్షిరామ్ దృష్టి ఢిల్లీ పీఠం మీదనే ఉండేది. కాబట్టి సైకిల్ యాత్రలు ఎక్కడ నుంచి మొదలుపెట్టినప్పటికీ చేరుకునేది ఢిల్లీకే.ఉద్యమానికి అవసరమైన నిధులకోసం ఉద్యోగులను సమీకరించాడు. వారితో బామ్ సెఫ్‌ను 1978లో ప్రారంభించాడు. "నీవు జన్మించిన సమాజానికి బదులుగా కొంత ఇవ్వు" అనే నినాదంతో సుమారు 20 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులను సమీకరించాడు.చెప్పులుకుట్టేవారు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు నెలజీతంలో నుంచి, రోజువారీ పనిలో నుండి కొంత దాచిపెట్టి ఇచ్చిన డబ్బును సమీకరించాడు. దళిత్ శోషిత సమాజ్ సంఘర్షణ సమితిని 1981లో ప్రారంభించి బహుజనులందరిని ఏకం చేసాడు. అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 , 1984 లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని రూపొందించి, బహుజనులకు రాజ్యాధికార దిశను కల్పించాడు.బహుజన రాజ్యాధికారం అనే సమరంలో కార్యకర్తలు నిజాయితీ పరులుగా, ప్రజలకు విధేయులుగా ఉండాలని చెప్పేవారు. ఎప్పుడు కూడా ఎవరికి లొంగిపోకూడదని నొక్కి చెప్పేవారు. విధేయత, లొంగిపోవడం వేరు వేరు అర్థాలు. విధేయత అనేది ప్రజలపట్ల నిబద్ధత కాగా లొంగి ఉండటం బానిసత్వం అని అనేవారు. కాన్షిరామ్ మాటలతో పాటు ఆచరణకు ప్రాధాన్యతనిచ్చేవాడు. ఈ సమాజానికి కావలసింది త్యాగధనులు అని అనేవాడు. ప్యాంటు చొక్కా వేసుకునీ, విజ్ఞానవంతులు పల్లెలకు వెళ్లి తమ సమాజమును ఏకం చేయాలనీ కాన్షిరామ్ ఆచరించి చూపించిన కాన్షిరామ్

అక్టోబర్ 9, 2006న గుండెపోటుతో న్యూఢిల్లీలో చనిపోయారు.జోహార్ జోహార్ మాన్య వార్శ్రీ కాన్షీ రామ్ జి,

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు నాయకులు





శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల సూర్యలంకలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి బాపట్ల జిల్లా స్పెషల్ ఆఫీసర్ కృతికా శుక్ల, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ఉప్పరపాలెం రోడ్డులోని రైల్వే గేటు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలి




శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: ఆర్ యు బి నిర్మించండి,ఉప్పరపాలెం రోడ్ లోని రైల్వే గేటు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలని పౌర సమాఖ్య సభ్యులు శనివారం విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్ కు రైల్వే స్టేషన్ లోవిజ్ఞప్తి చేశారు. ఎక్కువ ఎత్తులో ఆర్ యు బి నిర్మించకపోయినా, ద్విచక్ర వాహనదారులకు, కార్లు,ఆటోలకు అనువుగా ఉండే విధంగా నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు డిఆర్ఎం కు అందించిన వినతిపత్రంలో కోరారు, గేటు వేస్తే, ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుందని తెలిపారు. అలాగే నాలుగో నెంబర్, ఐదో నెంబర్ ప్లాట్ ఫామ్ లకు లిఫ్ట్ సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు. రైలు పేట వాసులకు ఉపయోగపడే విధంగా ఫుట్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్లాట్ ఫామ్ లపై చెప్పులు జారిపోయే విధంగా ఉండే టైల్స్ కాకుండా, రఫ్ టైల్స్ ను వాడాలని వారు డిఆర్ఎం దృష్టికి తెచ్చారు. వందే భారత్,జి టి ఎక్స్ప్రెస్ వంటి పలు రైళ్లు బాపట్ల స్టేషన్లో ఆపించాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందించిన వారిలో పౌర సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కె విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు జమ్రుద్ భాషా, ఫోరంపర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, సమాఖ్య సభ్యులు తోట రామాంజనేయులు, కరణం రవీంద్ర, మానం అప్పారావు ఉన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి చాలయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం స్థానిక బాలికల గురుకుల పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న బాలికలకు పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలని స్థానిక ఎస్సై బి మహేంద్ర అట్టలు పెన్నులు బహూకరించారు. స్థానిక కళాశాల ప్రిన్సిపల్ కే రమాదేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాసులు మరియు స్థానిక ఎస్సై బి మహేంద్ర హాజరైనారు ఈ సందర్భంగా ఎస్సై మహేంద్ర చిన్నారులకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమైనదని ఈ స్థాయి దాటి ముందుకు వెళితే జీవితంలో స్థిరమైన ఫలితాలు సాధిస్తారని కష్టపడి ఇష్టంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అగ్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యవసర వస్తువులు వితరణ




ఒంగోలు, శుభోదయం న్యూస్ : మానవతా సేవా సంస్థ ఒంగోలు శాఖ కన్వీనర్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో చక్కా వెంకట సుబ్బారావు శ్రీలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో ఒంగోలు కర్నూల్ రోడ్ లోని రావి ఆంజనేయులు రోడ్డు నందు గుడ్ న్యూస్ మినిస్ట్రీ అంధుల పాఠశాల నందు విద్యార్థులకు బియ్యము, నిత్యవసర వస్తువులు. సబ్బులు పేస్టు లు బ్రష్ లు పండ్లు కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి సమైక్య సమితి రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు సినీ నటులు దన్నారపు మస్తానావు మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ దివ్యాంగులకు కాస్మోటిక్స్ మరియు నిత్యవసర వస్తువులు అందించడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని తెలిపారు. మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ మాట్లాడుతూ అందులైన విద్యార్థులకు లిపి పుస్తకాలతో పాటు నిత్యవసర వస్తువులు అందించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. . మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించి ఎక్కువమంది పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో స్వర్ణ మోహన్ రావు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఊర చెరువును శాశ్వత మంచినీటి చెరువుగా మార్చాలి : సిపిఎం డిమాండ్



ఒంగోలు, శుభోదయం న్యూస్: నగరానికి నడిబొడ్డున ఉన్న ఊ ర చెరువులో ఏడు ఎకరాల భూమిలో శాశ్వత మంచినీటి చెరువుగా మార్చాలని డిమాండ్ చేశారు... ప్రస్తుతం ఆ స్థలంలోనగార పా ల క స సంస్థ డంపింగ్ యార్డ్ గా మార్చిడి.. చల్లచట్టతో ఆ ప్రాంతం ఉన్నది. వెంటనే చెత్తను తొలగించాలి ..చెట్లను తీసివేసి శాశ్వత మంచినీటి చెరువుగా మార్చి నగరంలో భూగర్భ జలాలను అడుగంటకుండాకాపాడావలసిందిగా సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.. ఈరోజు స్థానిక స సమస్యలపై. లపై ప్రజా చైతన్య యాత్ర. ఊర రచెరువు రోడ్డు నాగేంద్ర నగర్ ,వంటవారు కాలనీ ,,సమైక్యత నగర్ మంగళ పాలెం,,, కోటవీధి,, బండ్లమెట్ట,, తదితర ప్రాంతాలలో ప్రజా సమస్యలను పరిశీలించడం జరిగింది. కూరగాయల మార్కెట్లో చిరు వ్యాపారులకు శాశ్వతంగా వ్యాపారాలు చేసుకోవడానికి మార్కెట్ లోపల షెడ్లుఏర్పాటు చేయాలని అన్నారు.. ఫిష్ మార్కెట్ ని కూడా సందర్శించడం జరిగింది. షాదీఖానా పక్కన పెద్ద డ్రైనేజీ అనేక సంవత్సరాలలుగా%ఖ% ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వస్తున్నది... తక్షణమే ఈ మురు మురుగును తొలగించి శుభ్రం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.... స్థానికులు నాగేంద్ర నగర్ లో మంచినీళ్లు సక్రమంగా ఇవ్వడం లేదు కేవలం అరగంట మాత్రమే ఇచ్చి ఆపేస్తున్నారు.. నీళ్లు తాగడానికి సరిపోకపేదలు ఇబ్బంది పడుతున్నారు.. ఆ పక్కనే ఉన్నటువంటి పివిఆర్ బాయ్స్ హై స్కూల్ దగ్గర్లో ఉన్న రజకులవారి పంటలో మురుగు చెత్త డంపింగ్ యార్డ్ గా మారింది ...వాటన్నిటిని తొలగించాలన్నారు ... ఇళ్ల స్థలాలు టిట్కో ఇల్లు ఇళ్ల స్థలాలు,, టిట్కో ఇల్లుఎప్పుడొస్తాయి అని పేదలు ఎదురుచూస్తున్నారు... సమస్య తీవ్రంగా ఉన్నది .నందూరి ప్రసాద్ రావు నగర్ లో మురుగు,, దోమల సమస్య తీవ్రంగా ఉన్నది,, దోమల భారీ నుండికాపాడాలని అన్నారు... ఈ సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు ...ఈరోజు ఊరు చెరువులో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద ప్రచార యాత్ర బృందం నిరసన వ్యక్తం చేయడం జరిగింది... స్థానికులతో కలిసి ఆ ప్రాంతాల్లో నిరసన వ్యక్తం చేసాము... ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాల అడుగడకుండా కనీసం వాడుకునేరు కూడా వాడుకోవడానికి ఉపయోగించుకునే విధంగా ఈ చెరువు ఉపయోగపడింది దాని పాలకుల పాలకుల ముందు చూపు లేని కారణంగా ఈ చెరువును గూర్చి కొంత భాగాన్ని మార్కెట్ గానూ కొంత భాగాన్ని ఆక్రమణలతో వింపేశారు తద్వారా ఈ ప్రాంతంలో వాడుకునేరు లేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా పాలకులు స్పందించి శాశ్వత మంచినీటి చెరువుగా మార్చాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్ ,,తంబి శ్రీనివాసులు ,,నగర నాయకులు హుస్సేన్ ,,టి మహేష్,, సీనియర్ నాయకులు మారెళ్ళ సుబ్బారావు. స్థానిక నాయకులు అంజిరెడ్డి నరసింహారావు,, పో కల కోటేశ్వరరావు కొండూరి విశ్వసేన్ దండు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రసూతి వార్డును ప్రారంభించిన ఎరిక్షన్ బాబు.



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల పట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనముగా ఏర్పాటుచేసిన గిరిజన ప్రసూతి వార్డును ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మండలంలోని గిరిజనులకు ఈ వార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆస్పత్రిలో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆస్పత్రి లో పనిచేస్తున్న సిబ్బందికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ వైద్యశాల లోని వార్డులన్నీ పరిశీలించారు. ఇన్చార్జి సూపరింటెంట్ డాక్టర్ వైద్య సంజీవ్ ను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరింటెంట్ డాక్టర్ వైద్య సంజీవ్ డాక్టర్ లావణ్య డాక్టర్ మేర్సీ దోర్నాల మండల టిడిపి అధ్యక్షుడు ఏరువ మల్లికార్జునరెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగు ఉపాధ్యక్షుడు షేక్ మాబు దొడ్డ శేషాద్రి వెంకటేశ్వర్లు( చంటి) ఈ దర మల్లయ్య తాతిరెడ్డి వైద్య సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాన్షిరాం 91వ జయంతి కార్యక్రమం





ఒంగోలు, శుభోదయం న్యూస్: మాన్యవర్ కాన్షీరామ్ జయంతి కార్యక్రమం బి ఎస్ పి పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు తాటిపర్తి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది, తాటిపర్తి వెంకటస్వామి మాట్లాడుతూ బహుజన ఉద్యమానికి బలమైన కర్తృత్వం" అనే పదం, ఒక పనిని చేసే స్వాతంత్ర్యం కలిగి ఉండటం అని కూడా అర్థం బహుజన సమాజానికి విశేష ప్రాముఖ్యత కలిగి ఉంది. సమకాలీన రాజకీయ, సామాజిక పరిస్థితులను పరిశీలిస్తే, మళ్ళీ మనువాద శక్తులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సమూహాలను విభజించి వారి రాజకీయ, ఆర్థిక, విద్యా అవకాశాలను నియంత్రించేందుకు పాలకవర్గాలు పన్నిన కుతంత్రాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో బహుజన ఉద్యమ పునరుద్ధరణ కోసం కాన్షీరామ్ సాహెబ్ మార్గదర్శనం అత్యవసరం అని వెంకటస్వామి అన్నారు, బి ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూకాన్షీరామ్ బహుజన సమాజ శక్తీకరణకు మహా నాయకుడు.కాన్షీరామ్ జీవితం పూర్తిగా అంబేడ్కర్ మిషన్ సాధనకు అంకితమైంది. ఆయన 1965లో పూణేలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నప్పుడు, అంబేడ్కర్ మిషన్ గురించి తెలుసుకుని ఉద్యమంలో చేరారు. ఉద్యోగాన్ని వదులుకొని పూర్తిగా సమాజ సేవకు అంకితమై, అసలైన బహుజన నాయకుడిగా ఎదిగారు అని లక్ష్మీనారాయణ అన్నారు, మార్కాపురం నియోజకవర్గ బి ఎస్ పి పార్టీ ఇంచార్జ్ షేక్ అజీజ్ మాట్లాడుతూ1971లో బ్యాక్‌వర్డ్ అండ్ మైనారిటీస్ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ బామ్ సెఫ్ స్థాపన ద్వారా విద్యావంతుల సామాజిక భాధ్యతపై అవగాహన కల్పించి బహుజన ఉద్యోగస్తులు ఐక్యత తీసుకురావడం జరిగిందని తెలియజేశారు.ఆర్పిఐ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ దళిత షోషిత్ సమాజ్ సంఘర్షణ సమితి (డిఎస్4) ద్వారా రాజకీయ మార్పు కోసం ఉద్యమాన్ని చేపట్టారు. 1984లో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి "జిస్ కి జిత్నీ సంఖ్యా భారి, ఉస్ కి ఉత్నీ భాగీదారి" అనే నినాదంతో రాజకీయ ప్రాతినిధ్యాన్ని కృషి చేశారని చెన్నకేశవులు అన్నారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, కలలు దండోరా ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు, కుల రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు పినిక శ్రీనివాసరావు, డప్పు కళాకారులను రాష్ట్ర అధ్యక్షులు జె ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ బాబు మాదిగ, బీసీ సంఘ నాయకులు అప్పారావు, బిఎస్పి పార్టీ ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ జజ్జల ఏడుకొండలు, ప్రకాశం జిల్లా బీఎస్పీ పార్టీ కోశాధికారి ఎర్రయ్య, గిరిజన సంఘ నాయకులు సైదా నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు టి ఆనంద్, బహుజన నాయకులు జిలకర సుబ్బారావు, దళిత సంఘ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన పఠాన్ రియాజ్



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): సింగరాయకొండకు చెందిన పఠాన్ రియాజ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పీఏసీ సభ్యులు, కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి తన వంతుగా పనిచేస్తానని, మైనారిటీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని రియాజ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# అట్టహాసంగా ఆర్జీఎం ఎక్స్ పో - 25 ప్రారంభం



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): పాణ్యం మండలంలోని ఆర్.జి.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్స్ పో 25 ఉత్సవం మార్చి 15 శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవం ను రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ ప్రారంభించారు.ఈ ఉత్సవం లో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు విద్యార్థులు, పిల్లలు పెద్ద ఎత్తున ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో 100 పైగా వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే చిన్న పిల్లలకు, మహిళలకు, విద్యార్థులకు ఆనందాన్ని ఇచ్చే ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీటితోపాటు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆర్.జి.యం విద్యాసంస్థల అధినేత డాక్టర్ మిద్దె శాంతి రాముడు తెలిపారు. ఏడేళ్ల క్రితం వరకు ఉత్సవాలను నిర్వహిస్తూ ఉండేవారమని కరోనా సమయంలో ఈ ఉత్సవాల నిర్వహణలో జాప్యం ఏర్పడిందన్నారు. ప్రజలు ఈ ఉత్సవంలో ప్రశాంతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ఎండి శివరాం, శాంతిరాం జనరల్ ఆస్పత్రి ఎండి రఘురాం, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# షూటింగ్ స్పాట్ గా సూర్యలంకను చేయండి జిల్లా కలెక్టర్ కు మా ఏపీ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజు విన్నపం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: ఇప్పటివరకు పర్యాటక కేంద్రంగా ఉన్న సూర్యలంక బీచ్ తీరాన్ని సినిమా షూటింగులకు స్పాట్ గా ఏర్పాటు చేయవలసిందిగా మా– ఏపీ( మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా కోరారు. ఈ మేరకు ఆయన శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని కలసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో సినీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించిన నేపథ్యంలో సూర్యలంక బీచ్ లో సినిమా షూటింగులు చిత్రీకరించు కోవడానికి తగిన మౌలిక సదుపాయాలను కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. సినిమాల చిత్రీకరణకు అందమైన లోకేషన్లు సూర్యలంకలో ఉన్న నేపథ్యంలో చిత్రీకరణకు వచ్చే నటీనటులకు సాంకేతిక నిపుణులకు వసతి సౌకర్యంతో పాటుగా షూటింగ్ చేయటానికి రెండు గృహాలను ఆర్టు డైరెక్టర్లకు ఏర్పాటు చేయవలసిందిగా దిలీప్ రాజా కోరారు. జిల్లా కలెక్టర్ కలిసిన వారిలో సినీ దర్శకులు: అచ్చున కిషోర్, శ్రీనివాస యాదవ్, మణి వరుణ్, నరేష్ దోనె ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల పేదల పట్ల ఈ ప్రభుత్వం సహకరించాలి మన్యం నతానీలు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు మన్యం నతానీలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల నిరుపేదలైన చేతి వృత్తిదారుల బాధను అర్థం చేసుకుంటారని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం చేతి వృత్తిదారులకు ప్రతి సంవత్సరం 10000 చేయూతని అందజేయాలని అదేవిధంగా కరెంటు ఉచితంగా ఇవ్వాలని అదే విధంగా నిరుపేదల బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు,

# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన... 2 లక్షలు వరకు షూరిటీ లేకుండా లోన్..

ఏపీ స్టేట్ బ్యూరో, శుభోదయం న్యూస్: ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన దేశంలోని లక్షలాది కుటుంబాలకు ఉచిత సౌరశక్తిని అందిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్‌టాప్ సోలార్ చొరవగా పేరుగాంచిన ఈ పథకం ఇప్పటివరకు 10 లక్షల ఇళ్లకు సోలార్ ఎనర్జీ అందించింది. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ నాటికి ఈ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2027 మార్చి నాటికి కోటి ఇళ్లకు సౌరశక్తిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఈ స్కీం ముందుకు సాగుతోంది. ఈ పథకం ప్రయోజనాలు ఏంటి? గృహ యజమానులకు సౌర ఫలకాలను అమర్చుకోవడానికి 40% వరకు సబ్సిడీ.12 ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.75% సబ్సిడీ వడ్డీ రేటుతో రూ. 2 లక్షల వరకు పూచీకత్తు లేకుండా రుణాలను అందిస్తున్నాయి.రూ. 78,000 వరకు సబ్సిడీ లభించనుంది.సంవత్సరానికి కేవలం 6.75% వడ్డీ రేటుతో రూ. 6 లక్షల వరకు రుణం తీసుకునే ఛాన్స్.రూ. 2 లక్షల వరకు రుణాలకు ఎలాంటి ఆదాయ పత్రాలు అవసరం లేదు.మొత్తం ఖర్చులో 90% వరకు బ్యాంకు ఫైనాన్స్ సదుపాయం. అర్హత ప్రమాణాలు దరఖాస్తు దారుడు తప్పనిసరిగా భారతీయ పౌరుడై ఉండాలి.??సౌర ఫలకాలను అమర్చడానికి అనువైన పైకప్పు గల ఇంటి యజమానిగా ఉండాలి.ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి.ఇంతకు ముందు ఎలాంటి ఇతర ప్రభుత్వ సబ్సిడీని పొందకూడదు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజనకు దరఖాస్తు విధానం ??ముందుగా అధికారిక వెబ్‌సైట్ / ను సందర్శించండి.వినియోగదారుల ట్యాబ్‌లో "ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి (లేదా) "కన్స్యూమర్ లాగిన్" పై క్లిక్ చేయండి.మీ మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, ఓటీపీ ద్వారా ధృవీకరించండి.మీ పేరు, రాష్ట్రం, ఇతర వ్యక్తిగత వివరాలను నమోదు చేసి, ఇమెయిల్ ఐడీ ధృవీకరించండి.మీరు అవసరమైతే విక్రేత ఎంపికకు "అవును" లేదా "కాదు" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.'సోలార్ రూఫ్‌టాప్ కోసం దరఖాస్తు చేసుకోండి' పై క్లిక్ చేసి, మీ రాష్ట్రం, జిల్లా డిస్కామ్ వంటి ఇతర వివరాలను నమోదు చేయండి.సాధ్యాసాధ్య అంగీకారాన్ని పొందిన తర్వాత, విక్రేతను ఎంపిక చేసుకుని మీ బ్యాంక్ వివరాలను సమర్పించండి.ఆపై మీ సబ్సిడీ మంజూరైన తర్వాత సోలార్ ప్లాంట్‌ను అమర్చుకోవచ్చు.

# ఇంటి పన్నులు చెల్లించండి, పంచాయితీ అభివృద్ధికి సహకరించండి : ఈవో అరవింద రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద రెడ్డి అన్నారు. ఇప్పటికే తమ సిబ్బంది ద్వారా ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్నులు, నీటి కులాయి పన్నులు వసూళ్లు చేస్తున్నామని చెప్పారు. ఇంటి పన్ను వసూలు,నీటి పన్ను వసూలు చెల్లించకుండా ఉంటే మన పామూరు అభివృద్ధిని పామూరు ప్రజలే అడ్డుకున్న వారు అవుతారని నూటికి నూరు శాతం పన్ను చెల్లించి రాష్ట్రస్థాయిలో పామూరు పంచాయతీని ఆంధ్రప్రదేశ్లో మొదటి స్థానంలో నిలబెట్టడంతో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఇంటి పన్ను వసూళ్లతో ముడిపడి ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను పామూరు తెచ్చుకునే విధంగా పామూరు ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్థికవంతులు,విద్యావంతులు, వివిధ రకాలుగా ఉన్న పారిశ్రామిక వ్యక్తులు, వ్యాపారస్తులు, ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లించి పామూరు అభివృద్ధికి దోహదపడాలని జీవి అరవింద రెడ్డి కోరారు. పట్టణ అభివృద్ధి ప్రజల పైనే ఆధారపడి ఉందని ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధికి శ్రీకారం చుడతామని ఆమె పిలుపునిచ్చారు.

# శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న.. మాజీ ఎమ్మెల్యే కదిరి కుటుంబ సభ్యులు





పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ ( శుభోదయం న్యూస్) : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని మరియు భైరవకోనలో శ్రీ. త్రిముఖ దుర్గా బర్గులేశ్వర స్వామి ,కాలభైరవ స్వామి వార్లను శనివారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారి కుటుంబ సభ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భైరవకోనలో జలపాతాన్ని వీక్షించారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ అధికారిణి అరుణ,వాణి ,సుధా,మాధవి,నిషిత,తదితరులు పాల్గొన్నారు.

# మండల కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి - గంగసాని



**పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈరోజు పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రేపు (16-03-25) ఆదివారం ఉదయం 10 గంటలకు స్టానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీలకు సంబంధించి కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మన ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొంటున్నారు..కావున పామూరు మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి కోరారు.. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం,కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, %వీ%80 నాయబ్ రసూల్, పావులూరి ఆదినారాయణ, పాలేటి ప్రేమకుమార్, గంధం చిన్న పెద్దయ్య,కోరే శ్రీనివాసులరెడ్డి,ఎలిక నాగరాజు, రెక్కల సాయి,ఇర్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.**

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గద్దె ఏడుకొండలు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు డాక్టర్ ఏడుకొండల గారి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో గద్దె ఏడుకొండలు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం వాడకూడదని ప్లాస్టిక్ నివారణ కు కంకణం కట్టుకోవాలని ప్రమాణము చేపించినారు ఈ కార్యక్రమంలో కంబాలదిన్నె టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య గొల్ల భాస్కరరావు గొల్ల వీరబాబు సూర గోవిందమ్మ ఓరుగంటి సుబ్బమ్మ మల్లెల శ్రీనివాసులు ఉమ్మడి పద్మ నల్లబోతులజయమ్మ యాదాల చెన్నకేశవులు పోక శ్రీనివాసులు తదితరులు ప్లాస్టిక్ నివారణకు ప్రమాణము చేసినారు.



# భూములు కోల్పోయిన నర్సరీ రైతులకు త్వరలో నష్ట పరిహారం



రెంటచింతల, మండల రిపోర్టర్–శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రెంటచింతల సమీపంలోని 167 ఏడి జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన నర్సరీ రైతులు నష్టపరిహారం కోరుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు ఇటీవల వినతి పత్రం అందజేసిన నేపథ్యంలో సర్వే నిమిత్తం గురజాల ఆర్టీవో మురళీకృష్ణ శనివారం రెంటచింతలకు వచ్చి నర్సరీ రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. వినతి పత్రం అందించిన రైతులు నరమాల రామకృష్ణ, అల్లం జోసఫ్ రెడ్డిల నర్సరీ క్షేత్ర భూములను ఆయన పరిశీలించి ఏ మేరకు భూములు కోల్పోయింది సర్వే అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్న ఆయన త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. క్షేత్ర సందర్శనలో ఆర్డిఓ వెంట తహసీల్దార్ అర్జున నాయక్, ఉద్యాన అధికారి మోహన్, ఆర్ ఐ పల్లా రామకృష్ణ తదితరులున్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న.... కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు మండల చింతలపల్లి గ్రామంలో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారి సూచనలు మేరకు చింతలపాలెం గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన మొక్కలు నాటడం మరియు ప్రజలలో పర్యావరణం సంరక్షణ అవగాహన కల్పించడం కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, గుడిపాటి నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది రత్నకుమార్ ,కృష్ణవేణి, కావేరి రసూల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ ప్రజలకు శుభవార్త.. వారికి రూ.20వేల అదనపు సబ్సిడీ



(శుభోదయం న్యూస్) విజయవాడ: ఏపీ ప్రభుత్వం కొన్ని మంచి విషయాలు చెప్పింది. వాటిలో మనకు ఉపయోగపడేవి కొన్ని ఉన్నాయి. కొద్దిగా ప్రయత్నిస్తే, మంచి ప్రయోజనాలు పొందవచ్చు. సబ్సిడీలు దక్కుతాయి. కేంద్ర ప్రభుత్వ పథకం అయిన పీఎం సూర్య ఘర్ యోజనను.. ఏపీ ప్రభుత్వం.. ఏపీలో అమలు చేస్తోంది. ఆల్రెడీ ఈ పథకంలో సబ్సిడీ చాలా ఉంది. బీసీల కోసం దాన్ని ఇంకా పెంచాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ పథకం కింద బీసీలకు అదనంగా రూ.20,000 సబ్సిడీగా ఇస్తామని సీఎం చంద్రబాబు ఎక్స్ ద్వారా చెప్పారు.కొత్త లెక్కల ప్రకారం.. 2 సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు కోసం రూ.1.20 లక్షలు అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.60,000 రాయితీగా ఇస్తుంది. దీనికి అదనంగా ఏపీ ప్రభుత్వం మరో 20 వేలు సబ్సిడీగా ఇస్తూ.. ఆ డబ్బును ప్రభుత్వం భరిస్తుంది. అంటే బీసీలకు రూ.80,000 సబ్సిడీ వచ్చినట్లు అవుతుంది. సీఎం ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. ఏమన్నారంటే.. సోలార్‌తోపాటూ.. విండ్, పంప్డ్ స్టోరేజీ, హైడల్, రిన్యూవబుల్, బ్యాటరీ ఎలక్ట్రిసిటీని వాడుకునేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏపీలో కరెంటును ఇళ్లు, కంపెనీలు, ఫ్యాక్టరీలు, వాహనాలకు వాడుతున్నారు

# దోర్నాల పట్నంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు.



దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా ఇదిపెద్ద దోర్నాల మండలం దోర్నాల పట్నంలో స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయముగా చీపురు పట్టి రోడ్లను వీధులను శుభ్రపరిచారు. ప్రజలకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నిషేధించాలని గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు. తడి చెత్త పొడి చెత్త కుండీలలో వేయాలన్నారు. మన పరిసరాలను మనమే శుభ్రపరచుకోవాలన్నారు. నటరాజ్ సెంటర్లో మానవహారం ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించామన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో నాసర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు దోర్నాల మండల టిడిపి అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున రెడ్డి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగు ఉపాధ్యక్షుడు షేక్ మాబు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కేతి మురళి కొప్పుల సుబ్బారెడ్డి ఖాన్ ఈదర మల్లయ్య షేక్ మంజు షేక్ మౌలాలి కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ ఈ దేవయ్య దొడ్డ శేషాద్రి వెంకటేశ్వర్లు( చంటి) కటికల దానం. ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో భూమ్మీదకు సునీత విలియమ్స్



వాషింగ్టన్: అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ త్వరలోనే భూమ్మీద అడుగుపెట్టనున్నారు. నాసా–స్పేస్ ఎక్స్‌లు కలిసి చేపట్టిన క్రూ–10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగామిలతో కూడిన ఫాల్కన్–9 రాకట్ ఈరోజు ఉదయం 4.33 నిమిషాలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 2024 జూన్‌లో సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్, నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్ మిషన్ క్రూ–9 మిషన్‌లో భాగంగా బోయింగ్ స్టార్‌లైనర్ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్లారు. అయితే వీళ్లు వెళ్లిన రాకెట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బోవ్‌లు తిరిగి భూమి మీదకు వచ్చారు. కానీ, సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ అక్కడే ఉండిపోయారు. దాదాపు 9 నెలలుగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లోనే ఉంటున్నారు. అమెరికాలో రెండోసారి అధికారంలోకి రాగానే సునీతా, బచ్‌ని వెన్కక్కి తీసుకురావాలని నాసా–స్పేస్ప్‌ను ఆదేశించారు. మూడు రోజుల క్రితమే క్రూ–10 మిషన్‌కు ఏర్పాట్లు చేశారు. దీంతో, సునీత, బచ్ మరో వారం రోజుల్లో భేమి మీదకు వచ్చే అవకాశం ఉంది.

# గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం రాదు

## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్




న్యూఢిల్లీ: గ్రీన్‌కార్డు ఉన్నంత మాత్రాన అమెరికా లో నిరంతరం ఉండలేరని, ఆ హక్కు గ్రీన్‌కార్డు హోల్డర్లకు ఉండబోదని, అమెరికా ప్రభుత్వం తలచుకుంటే వారిని వారి దేశాలకు డిపోర్ట్ చేయొచ్చ ని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్ అన్నారు. అ మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రంప్ గోల్డ్ కా ర్డ్'ద్వారా విదేశీయులు అమెరికాపౌరసత్వం పొం దొచ్చని, అయితే అందుకు ఐదు మిలియన్ డాలర్లను అమెరికాలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంద న్న నేపథ్యంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు నిర్వహించినందుకుగాను కొలంబియా యూనివర్శిటీ విద్యార్థిని డిపోర్ట్ చేసే విషయం గురించి చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ కార్డు అనేది ప్రవాస చట్టాన్ని ఉల్లంఘించే చర్యలు చేపట్టనంత వరకు అమెరికాలో ఉండి, పనిచేసుకునే శాశ్వత నివాస హక్కును ఇస్తుంది. అమెరికాలో అత్యధిక గ్రీన్ కా ర్డులు కలిగిన వారిలో రెండో స్థానం భారతీయుల దే. 'అమెరికా అధ్యక్షుడు లేక విదేశాంగ కార్యదర్శి ఏ ప్రవాసి అయినా తమ దేశంలో ఉండకూడదనుకుంటే అలాంటి వారికి చట్టబద్ధంగా నివసించే హక్కు ఉండదు' అని వాన్స్ వివరించారు.

# 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో..?'



న్యూఢిల్లీ: ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ వియాత్నాం పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం కురిపించింది. ప్రత్యేకంగా న్యూ ఇయర్, హోలీ సమయాల్లో రాహుల్ వియాత్నాంకు వెళ్లడానికి కారణం ఏమిటో అని సెటైర్లు వేసింది. ఈ మేరకు బీజేపీ ఎంపీ రవి శంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు. వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తరచు వియాత్నాం అంటూ విమానం ఎక్కుతున్నారని, ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకలకే కాకుండా, ఇప్పుడు హోలీ సంబరాల సమయంలో కూడా రాహుల్ వియాత్నాంలోనే ఉన్నారన్నారు. రాహుల్ ఆ దేశ పర్యటనకు వెళ్లడానికి ఆంతర్యం ఏమిటో తెలుసుకోవాలని తమకు కూడా చాలా ఆతృతగా ఉందన్నారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు జాతీయ సంతాప సభ ఏర్పాటు చేసిన సమయంలో కూడా రాముల్ గాంధీ వియాత్నాంలోనే ఉన్నారు. అప్పుడు కూడా బీజేపీ విమర్శలు ఎక్కువ పెట్టింది. తమ నాయకుడు మన్మోహన్ సింగ్ సంతాప సభకు దూరంగా ఉండి రాహుల్ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడింది. ఈ జనవరిలో రాహుల్ వియాత్నాం పర్యటనకు వెళ్లిన సమయంలో బీజేపీ విమర్శించగా, కాంగ్రెస్ సంయమనం పాటించింది,. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకడు హరీష్ రావత్.. రాహుల్ ను వెనకేసుకొచ్చారు. వియాత్నాం ఎకానామిక్ ఫ్రేమ్ వర్క్ ను స్టడీ చేయడానికి రాహుల్ అక్కడకు వెళ్లారంటూ చెప్పుకొచ్చారు. ని

# కెసిఆర్ వందేళ్లు ఆరోగ్యంగా..

# ప్రతిపక్షంలో ఉండాలి: సిఎం



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. అయితే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కెటిఆర్‌లపై విమర్శలు చేశారు. బిఆర్ఎస్‌కు స్టేచర్ పట్ల ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ పట్ల లేదని మండిపడ్డారు. "ఆనాడు అధికార పార్టీగా బిఆర్ఎస్‌కు స్టేచర్ ఉండేది. 2023 డిసెంబర్‌లో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా స్టేచర్ ఇచ్చారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా ఇచ్చి మార్చురీకి పంపించారు. బిఆర్ఎస్ నేడు మార్చురీలో ఉందని చెప్పాను.. అందులో తప్పేముంది. బిఆర్ఎస్ మార్చురీలో ఉందని నేను చెబితే.. పెద్దాయన కెసిఆర్‌ను నేను అన్నట్లుగా కెటిఆర్, హరీశ్‌రావు చిత్రీకరించారు. అంత కుంచిత స్వభావం నాకు లేదు. చంద్రశేఖర్‌రావు వద్ద ఉన్న కుర్చీని 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలు గుంజుకొని నన్ను కూర్చొబెట్టారు. చంద్రశేఖర్‌రావు వద్ద తీసుకోవడానికి ఇంకేముంది. వారి వద్ద ఉన్నది ప్రధాన ప్రతిపక్ష హోదా.. ఆ హోదా కెటిఆర్ లేదా హరీశ్‌రావుకు కావాలి. తప్పుడు మాటలు నాకు ఆపాదిస్తున్నారు. నేను ఆలా కోరుకోవడం లేదు. కెసిఆర్.. వందేళ్లు ఆయురారోగ్యాలతో ప్రతిపక్షంలోనే ఉండాలి.. నేను ఇక్కడనే ఉండాలి. చంద్రశేఖర్‌రావు సూచనలు చేస్తూనే ఉండాలి నేను మంచి పరిపాలన అందిస్తూనే ఉండాలి " అని రేవంత్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సమసమాజానికి దిక్సూచి కార్ల్ మార్క్స్



కార్ల్ మార్క్స్ 1883 మార్చి 14న మరణించారు. మార్చి 17న లండన్‌లోని హైగేట్లో మార్క్స్ సమాధి దగ్గర ఆయన జీవనసహచరుడు ఏంగెల్స్ ప్రసంగిస్తూ డార్విన్ ఏ విధంగా జీవప్రకృతి అభివృద్ధి నియమాన్ని కనుగొన్నారో సరిగ్గా అదే విధంగా మార్క్స్ మానవ చరిత్ర అభివృద్ధి నియమాన్ని కనుగొన్నారు మార్క్స్ పేరు యుగయుగాల వరకు సజీవంగా వుంటుంది. ఆయన కృషి చిరస్థాయిగా వుంటుంది అని చెప్పిన మాటలు అక్షర సత్యాలు. మార్క్స్ 141వ వర్ధంతికి ఒక వ్యాసం రాయాలని కార్ల్ మార్క్స్ పేరును బింగ్ సెర్చ్‌లో చూస్తే 1 కోటి 55 లక్షల ఫలితాలు వచ్చాయి. ఇతర ప్రముఖులకు అందనంత ఎత్తులో మార్క్స్ ఉన్నాడు. 141 సంవత్సరాల తర్వాత కూడా ప్రపంచం అంతా చర్చిస్తున్న అత్యంత ప్రభావశీల వ్యక్తిగా కొనసాగుతున్నాడు. ఈ వెతుకులాటలో మరో పుస్తకం కనిపించింది. మార్క్స్ ఇండియాకు వచ్చారు అన్న పేరు ఆకర్షించింది. ఈ పుస్తకాన్ని 1975లో మనోహర్ బుక్ సర్వీసెస్ వారు ప్రచురించారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు పిసి జోషి, కె దామోదరన్‌లు సంయుక్తంగా సుదీర్ఘమైన ముందుమాట రాశారు. ఈ ముందుమాట లోరెండు ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. మొదటిది మార్క్స్ జీవించి ఉన్న కాలంలోనే ఆయనతో కలకత్తాకు చెందిన తొలి సోషలిస్టు భావజాలికులు నెలకొల్పుతున్న సంబంధాల ప్రస్తావన ఆశ్చర్యపరిచింది. మార్క్స్ సారథ్యంలో 1866లో ప్రారంభమైన ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్‌లో భారతదేశపు విభాగాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించమని కోరుతూ ఈ కలకత్తా మిత్రులలో ఒకరు లేఖ పంపించారు. 1871 ఆగస్టు 15న జరిగిన ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్‌లో ఆ లేఖను చర్చించినట్లు మినిట్స్‌లో పేర్కొన్నారు. ఈ విభాగం ఏర్పాటుకు అనుమతిస్తూ, స్వయం పోషకంగా వుండాలని, స్థానికులను సభ్యులుగా చేసుకోవాలని సలహా ఇచ్చినట్లు మినిట్స్‌లో వున్న దానిని ముందుమాటలో ఉటంకించారు. అంతేకాదు 1871 ఆగస్టు 19న 'ది ఈస్టర్న్ పోస్టు నెంబరు 151' లో ఇంటర్నేషనల్ జనరల్ కౌన్సిల్ సమావేశంపై ప్రచురించిన వార్తలో కలకత్తా నుంచి అందిన ఉత్తరంలోని కొన్ని భాగాలను ఉటంకిస్తూ వచ్చిన వార్తను యథాతథంగా మన ముందుంచారు. అధికారయుతంగా ఇంత సమాచారం దొరికినప్పటికీ కలకత్తా బృందం పేర్లు మాత్రం రికార్డులలో కనిపించలేదని ముందుమాటలో రాశారు. రెండో అంశం : సోవియట్ విప్లవం తర్వాత మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ రచనలు చాలా వచ్చాయి. కాని, రష్యన్ విప్లవానికి ముందే 1912లో ఉత్తర భారతదేశానికి చెందిన హరదయాళ్, కేరళకు చెందిన రామకృష్ణ పిళ్ళైలు మార్క్స్ జీవిత చరిత్రలు రాశారు. ఆ రెండు పుస్తకాలను ఇందులో ప్రచురించారు. మార్క్స్ జీవించివున్న కాలంలో, రష్యన్ విప్లవం జరగడానికి ముందుగానే ఇలా మార్క్స్ భారతదేశానికి వచ్చిన అపురూపమైన విషయాలను ఈ పుస్తకం వెల్లడిస్తుంది. రష్యన్ విప్లవ ప్రభావం మన దేశంలో జరుగుతున్న జాతీయోద్యమం మీద గొప్ప ప్రభావాన్ని చూపించింది. మార్క్స్ భావజాలం, రష్యన్ విప్లవ ప్రభావంతో జాతీయోద్యమంలో భాగంగా 1920లో కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడింది. 1923లోనే తొలి మే డేను మద్రాసులో సింగార వేలు నిర్వహించి, ఎర్రజెండాను మొదటిసారి ఎగురవేశారు. వివిధ ప్రాంతాల్లో వున్న కమ్యూనిస్టులు 1925లో కమ్యూనిస్టు పార్టీగా సంఘటితం అయ్యారు. కార్మిక సంఘాలతోపాటు వివిధ ప్రజా సంఘాలను నిర్మించి జాతీయోద్యమంలో ప్రజల భాగస్వామ్యాన్ని విస్తరింపజేశారు. గాంధీజీ స్వాతంత్ర్యోద్యమానికి సారథిగా గుర్తింపు పొందినా ఈ ప్రజా సంఘాల ఉద్యమాల ఒత్తిడితోనే గాంధీజీ సహాయ నిరాకరణ నుంచి పూర్ణ స్వరాజ్యానికి, ఉప్పు సత్యాగ్రహం పేరుతో శాసనోల్లంఘనకీ అంతిమంగా సాధించడం లేదా మరణించడం నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమానికి పూనుకున్నారు. ఈ ప్రజా ఉద్యమాల వెనుక మార్క్స్ భావజాలం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. భారతీయ గ్రామీణ వ్యవస్థ ప్రత్యేకతలను, కులవ్యవస్థ పాత్రను విశ్లేషించే వ్యాసాలు రాశారు. అవి నేటికీ అపురూపమైన రచనలుగానే ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికల్లో కమ్యూనిస్టులు ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన క్రమంలో మార్క్స్ భావజాలం దేశప్రజలలో పొందిన విశేష ఆదరణకి తార్కాణంగా నిలుస్తుంది. తెలుగు రాష్ట్రాలలో మార్క్స్ భావజాలం రాజకీయరంగాన్నే కాదు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక పరిణామాలను తెచ్చింది. 1990 దశకంలో మార్క్స్‌కు గ్రహణం పట్టినట్లు అనిపించింది. సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాలు కనుమరుగు కావడంతో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు మార్క్స్ భావజాలానికి కాలం చెల్లిందని ప్రకటించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ చిరస్థాయిగా వుంటుందని ప్రచారం చేశారు. ఈ ప్రచారం మూణ్ణాల ముచ్చ టే అయింది. 2008 నుండి పెట్టుబడిదారీ దేశాలు ఒక దాని తర్వాత మరొకటి చివరికి అన్నీ సంక్షోభంలో కూరుకుపోయా యి. ఉద్దీపనల చిట్కాలు వాటిని గట్టెక్కించలేకపోతున్నాయి. దాంతో పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు బుర్రలు గోక్కుంటున్నారు. పెట్టుబడి చలనసూత్రాల కోసం మార్క్స్ రచనలే శరణ్యం అంటున్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా మార్క్స్ రచనల అధ్యయనం విస్తారంగా పెరిగింది. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంపద కేంద్రీకరణ అనివార్యం అని అదే స్థాయిలో పేదరికం, దారిద్ర్యం మరొక చోట పేరుకుపోతుందని మార్క్స్ చేసిన విశ్లేషణ నేటి అంతరాల ప్రపంచం తిరుగులేని వాస్తవంగా నిరూపిస్తున్నది. ఈ నేపథ్యంలో 10 సంవత్సరాలు పైబడిన మోడీ పాలనను పరిశీలన చేసుకోవాలి. మోడీ పాలనలో ప్రపంచంలోనే అత్యధికంగా అంతరాలు పెరిగిన దేశంగా మారింది. 2013 నాటికి 50 మంది బిలియనీర్లు అంటే 100 కోట్లకు పైబడిన డాలర్ల సంపదగలవారు లేదా 8000 కోట్లకు రూపాయలకు పైబడిన సంపదగలవారు వుంటే 2024 నాటికి 169 మంది బిలియనీర్లు పుట్టుకొచ్చారు. ప్రపంచ బిలియనీర్లలో అమెరికా, చైనా తర్వాత మూడో స్థానానికి దూసుకుపోయింది. ఈ 169 మంది బిలియనీర్ల దగ్గరే రూ. 78 లక్షల కోట్ల సంపద పోగుపడింది. ఆక్స్‌ఫామ్ నివేదికల ప్రకారం దేశంలో 1 శాతం దగ్గర 46 శాతం దేశసంపద పోగుపడగా 10 శాతంగా ఉన్న బిలియనీర్లు, కార్పొరేట్లు, కుబేరుల దగ్గర మొత్తం దేశ సంపదలో 77 శాతం గుట్టపడింది. ఒక దశాబ్దకాలంలోనే విపరీతంగా దేశంలో సంపద కేంద్రీకరణ జరిగింది. స్థూలంగా 10 ఏళ్ల మోడీ పాలన ప్రధానంగా కార్పొరేట్ల కోసం సాగినపాలన. దాని పర్యవసానంగానే దేశసంపద వారి పంచకు చేరింది. ఈ 10 ఏళ్ల లో 35 శాతం గావున్న కార్పొరేట్ పన్నును అంచెలంచెలుగా 22 శాతానికి తగ్గించారు. వారికే దాదాపు 20 లక్షల కోట్ల అప్పులను రద్దు చేశారు. గతంలో 10 శాతం వున్న వారసత్వ పన్నును పూర్తిగా తొలగించారు. ఇది మోడీ పాలన సంగ్రహ చిత్రం. దేశ సంపదను కార్పొరేట్లు స్వంతం చేసుకుంటూపోతున్నారు. మరో పక్క రైతులు, సామాన్యులు, పేదలు కార్పొరేట్ల అనుకూల పాలనలో నలిగిపోతున్నారు. 10 శాతంగా వున్న కార్పొరేట్ల దోపిడీకి– 75% నలిగి పోతున్న దేశ ప్రజలకీ మధ్య నెలకొన్న వైరుధ్యమే ప్రస్తుత ప్రధాన వైరుధ్యంగా గుర్తించాలి. మార్క్స్ ఏనాడో చెప్పిన సంపద కేంద్రీకరణ దాని పర్యవసానాలు ఇప్పుడు మోడీ పాలనలో ప్రత్యక్షంగా చూస్తున్నాం. కార్పొరేట్ల దోపిడీని కట్టడి చెయ్యడానికి, శ్రమజీవుల సంక్షేమ విస్తరణకి పోగుపడ్డ సంపద పునఃపంపిణీ తక్షణ అవసరం అయింది. ఈ దిశగా అన్ని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ప్రజలను సమీకరించే ఉద్యమాలకు సన్నద్ధం కావాలి. మోడీ పాలనాపరంగా బలహీనుడే, ప్రజల మీద భారాలు మోదే సాధారణ రాజకీయ నాయకుడే, కార్పొరేట్ దోపిడీకి ద్వారాలు తెరిచేవాడే. ఆయన ప్రజాకర్షణ ఆయన అనుసరిస్తున్న రాజకీయ విధానాలలో లేదు. విభజన రాజకీయంలో విద్వేష భావజాలంలో వుంది. దానిని తన ఆకర్షణగా మార్చుకునే పరిభాషలో వుంది. అందువల్ల మోడీ రాజకీయం మీద చేసే పోరాటం కేవలం ఆర్థిక అంశాల మీద చేస్తేసరిపోదు. మోడీ రాజకీయం మీద పోరు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కతిక రంగాలన్నింటా జరగాలి. ఇందులో సాంస్క తిక రంగంలో జరిగే పోరాటం కీలకం అవుతుంది. అలాంటి బహుముఖ పోరాటాలకు, ప్రజాఉద్యమాలకు మార్క్స్ భావజాలమే మనకు దారి చూపిస్తుంది. సమసమాజ సాధనకు ఆయనే దిక్సూచి.

# ఎంఎస్‌యుడిని నివారించే జన్యుథెరపీ



మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అనేది బలహీనపరిచే, వారసత్వంగా వచ్చే అరుదైన జన్యుపరమైన రుగ్మత. ఇది శరీరంలోని అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితికి దారితీస్తుంది. అందువల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతాయి. ఈ పరిస్థితిని వెంటనే గుర్తించి వైద్య చికిత్స అందించగలిగితే ఫరవాలేదు. లేకుంటే కాలేయ మార్పిడి వరకు దారి తీయడమే కాదు, ప్రాణాంతకం కూడా కావచ్చు. ఈ జన్యుపరమైన రుగ్మత నివారణకు జన్యుపరమైన చికిత్సను శాస్త్రవేత్తలు కనుగొనగలిగారు. ఈ విధమైన రుగ్మతతో జన్మించిన ఆవుదూడలో ప్రయోగాత్మకంగా జన్యుపరమైన చికిత్స చేసి ప్రాణాంతక లక్షణాలు పునరావృతం కాకుండా కాపాడగలిగారు. పాలు, మాంసం, గుడ్లు వంటి ప్రొటీన్లు అత్యధికంగా ఉండే ఆహారాల్లో ఇవిల్యూసిన్, ఐసోలూసిన్, వాలైన్ వంటి అమినో ఆమ్లాలను విచ్ఛిన్నం చేయడానికి బిసికెడిహెచ్ కాంప్లెక్స్ ఎంజైములు అవసరం. ఈ ఎంజైములు శరీరంలో తయారయ్యేలా బిసికెడిహెచ్‌ఎ, బిసికెడిహెచ్‌బి లేదా డిబిటి అనే మూడు జన్యువులు సంకేతాలు అందిస్తుంటాయి. అలాంటి ఈ మూడు జన్యువుల్లో ఉత్పరివర్తనాలు సంభవిస్తే ఎంజైముల కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా అమినో ఆమ్లాలను సరిగ్గా విచ్ఛిన్నం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల అమినో ఆమ్లాలు మూత్రంలో పేరుకుపోయి విషపూరితంగా మారుతుంటాయి. ఈ విధమైన రుగ్మత వారసత్వంగా సంక్రమించే అవకాశం ఉంటుంది. ఈ రుగ్మతనే మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ (ఎంఎస్‌యుడి) అని అంటారు. ఇప్పుడు శాస్త్రవేత్తలు కనుగొన్న జన్యుపరమైన చికిత్స రెండు రకాల క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ రోగులకు మున్ముందు ఆదుకునే అవసరం కలుగుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధికి పరిమితమైన చికిత్స అవకాశాలు ఉంటున్నాయి. బ్రాంచ్డ్ చైన్ ఆల్ఫాకీటో యాసిడ్ డీహైడ్రోజినేస్ కాంప్లెక్స్ ప్రొటీన్ సబ్‌యూనిట్‌లను క్రోడీకరించే మూడు జన్యువుల్లోని ఉత్పరివర్తనాల నుంచి క్లాసిక్ మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ పుడుతుంది. ఈ వ్యాధి లక్షణాలున్న వారికి తక్కువ ప్రొటీన్లు కలిగిన ఆహారం ఇస్తుంటారు. చివరికి నాడీ సంబంధిత రుగ్మతలు, మెదడు దెబ్బతినే ప్రాణాంతకమైన పరిస్థితులు ఏర్పడతాయి. రెండు రకాల క్లాసిక్ ఎంఎస్‌యుడి వ్యాధికి కొత్త జన్యు చికిత్స ప్రత్యామ్నాయం అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూనివర్శిటీ ఆఫ్ మాసాచుసెట్స్ చాన్ మెడికల్ స్కూల్‌కు చెందిన డాక్టర్ జియామింగ్ వాంగ్ బృందం ఈ కొత్త జన్యుపరమైన చికిత్సపై ప్రయోగాలు చేశారు. అడినో అసోసియేటెడ్ వైరస్ వెక్టర్స్‌ను ఉపయోగించి బిసికెడిహెచ్‌ఎ, బిసికెడిహెచ్‌బి అనే క్రియాత్మకమైన జన్యుకాపీలు రూపొందించగలిగారు. జన్యు చికిత్స ప్రకారం ఎలుకలోని ప్రాణాంతక కణాలను తొలగించి మేలు చేకూర్చే కణాలను చేర్చగలిగారు. బిసికెడిహెచ్‌ఎ, లేదా బిసికెడిహెచ్‌బి అనే నిర్దిష్ట జన్యువు లోపంతో జన్మించిన ఎలుకలో ప్రత్యామ్నాయ జన్యువును చేర్చి ఎలుకకు ప్రాణగండం తప్పించగలిగారు. ఒక వ్యవసాయ క్షేత్రంలో క్లాసిక్ ఎమ్ఎస్‌యుడితో కొన్ని కొత్త ఆవుదూడలు చనిపోతుండడాన్ని గమనించగలిగారు. తమ జన్యుచికిత్స విధానం కింద సింగిల్ డోస్‌తో బొవిన్ జీనోమ్ ప్రకారం జన్యుక్రమబద్ధీకరణ చేయగలిగారు. ఈ ప్రక్రియతో రెండేళ్ల తరువాత ఆ ఆవుదూడ బాగా వృద్ధి చెందింది. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోగలిగింది. ఎంఎస్‌యుడి అనేది వారసత్వంగా సంక్రమిస్తుంది. తల్లిదండ్రుల్లో పరివర్తన చెందిన జన్యువులు ఉంటే ఎంఎస్‌యుడి లక్షణాలున్న బిడ్డలు పుడతారు. ఇలాంటి లక్షణాలున్న శిశువులు పుట్టిన కొన్ని రోజుల్లోనే ఈ వ్యాధి లక్షణాలు బయటపడుతాయి. ప్రపంచ వ్యాప్తంగా 185000 జననాల్లో ఒకరికి ఎమ్ఎస్‌యుడి వస్తుందని అంచనా. సాధారణ జనాభాతో పోలిస్తే మెన్నోనైట్ జనాభాలో ఎంఎస్‌యుడి ఎక్కువగా కనిపిస్తుంది. పాత ఆర్డర్ మెన్నోనైట్ జనాభాలో 380 మందిలో ఒకరికి కనిపించింది అష్కనాజీ యూదు జనాభాలో 26,000 మందిలో ఒకరికి ఎంఎస్‌యుడి వస్తుందని భావిస్తున్నారు. అమెరికాలో దాదాపు 2000 మంది ఎంఎస్‌యుడితో బాధపడుతున్నారు. ఎంఎస్‌యుడి ఉన్న చాలా మంది నవజాత శిశువుల్లో మొదట్లో స్క్రీనింగ్, రక్తం, మూత్రం, పరీక్షలు, ఇఎస్ఐ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తిస్తారు.

# అనకాపల్లిలో 'అణు' విద్యుత్ ప్లాంట్!

**2,800 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటుచేసేందుకు ఎన్టీపీసీ యోచన**

**రెండువేల ఎకరాల భూమిని కేటాయించాలంటూ ప్రభుత్వానికి లేఖ**

**దేశవ్యాప్తంగా 23 ప్రాంతాల్లో న్యూక్లియర్ పవర్ ప్లాంట్లఏర్పాటుకు నిర్ణయం**

**తెలుగు రాష్ట్రాల్లో చెరొకటి ఏర్పాటు చేసే అవకాశం**

**భయాందోళనలో జిల్లా ప్రజలు**



విశాఖపట్నం: అనకాపల్లి జిల్లాలో అణు విద్యుత్ ప్లాంటు (న్యూక్లియర్ పవర్ ప్లాంటు) ఏర్పాటుచేయాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) నిర్ణయించింది. ఇందుకోసం జిల్లాలో దాదాపు రెండువేల ఎకరాల మేరకు భూమి కేటాయియిచాలంటూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది. మొత్తం 2,800 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటుచేసే ఈ అణు విద్యుత్ ప్లాంటు కోసం రెండువేల ఎకరాల మేర భూమి అవసరమవుతుందని ఎన్టీపీసీ భావిస్తోంది. ఇందుకోసం అనకాపల్లి జిల్లా అనువైనదిగా గుర్తించిన ఎన్టీపీసీ.. ఈ ప్లాంటు ఏర్పాటుకు రూ.20 వేల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు.. ఈ విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకోసం రోజుకు మూడు బిలియన్ గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. కానీ, ఈ అణు విద్యుత్ ప్లాంటు ఏర్పాటుపై ఇప్పటికే అనేక అనుమానాలున్నాయి.

### ఎందుకంటే.. శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ వద్ద

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తున్న అణు విద్యుత్ ప్లాంటుపై ఇప్పటికే అనేక పోరాటాలు జరుగుతున్నాయి. ఈ ప్లాంటు ఏర్పాటువల్ల తమకు ఆరోగ్య సమస్యలు వస్తాయంటూ ప్లాంటు ఏర్పాటును స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో అనకాపల్లి జిల్లాలో ఎన్టీపీసీ తలపెట్టిన అణు విద్యుత్ ప్లాంటుపై జిల్లా ప్రజల్లోనూ భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### తెలుగు రాష్ట్రాల్లో చెరొకటి..

వాస్తవానికి.. దేశవ్యాప్తంగా 30 గిగావాట్ల (30 వేల మెగావాట్లు) సామర్థ్యం కలిగిన అణు విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుచేయాలని ఎన్టీపీసీ నిర్ణయించుకుంది. 'ఎన్టీపీసీ పరమాణు ఉర్జ నిగమ్' అనే సంస్థను ఇందుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసింది. దేశవ్యాప్తంగా 23 ప్రాంతాలు అనువైనవిగా గుర్తించింది. రోజురోజుకీ బొగ్గు లభ్యత తగ్గిపోవడంతో పాటు సోలార్, విండ్ నుంచి కచ్చితంగా ఇంత మొత్తం విద్యుత్ వచ్చే అవకాశముందని చెప్పే వీల్లేకపోవడంతో దేశ విద్యుత్ అవసరాలను తీర్చేందుకుగానూ అణు విద్యుత్ వైపు ఎన్టీపీసీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో ఒక్కొక్కటి 700 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు ప్లాంట్లు ఏర్పాటుచేసేందుకు అవకాశముందని ఎన్టీపీసీ తేల్చింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు పక్కనున్న తెలంగాణలో కూడా ఒక అణు విద్యుత్ ప్లాంటు ఏర్పాటుచేయాలని ఎన్టీపీసీ నిర్ణయించినట్లు సమాచారం. అయితే, ప్లాంటు ఏర్పాటుకు అనువైన ప్రాంతం ఏదీ అనే విషయంపై మాత్రం ఇంకా స్పష్టతరాలేదని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. అణు విద్యుత్ ప్లాంట్‌కు భారీగా నీటి లభ్యత అవసరం ఉంటుందని.. ఈ అవసరాలను పోలవరం ద్వారా తీర్చుకునే వెసులుబాటు ఉందని కూడా ఎన్టీపీసీ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### అణు ధార్మికత ముప్పుపై జిల్లా ప్రజల్లో ఆందోళన..

ఇక అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై మొదటి నుంచీ ఆందోళన ఉంది. ఈ ప్లాంటు ఏర్పాటైతే తమ భూములను కోల్పోవడంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తి, ప్రాణాలకు ముప్పు తప్పదన్న అభిప్రాయాలున్నాయి. దీన్నుంచి వచ్చే అణు ధార్మికతవల్ల ప్రధానంగా క్యాన్సర్‌తో పాటు ఎక్యూట్ రేడియేషన్ సింగ్రోమ్, ఎనీమియా వంటి జబ్బులతో ప్రాణాల మీదకు వస్తుందన్న భయాందోళనలు ఉన్నాయి. మరోవైపు.. 1986లో ఉక్రెయిన్‌లోని చెర్నోబిల్‌లో జరిగిన సంఘటనతో పాటు 2011 జపాన్‌లో జరిగిన అణు విద్యుత్ ప్లాంటు దుర్ఘటనలవల్ల చోటుచేసుకున్న నష్టాన్ని ప్రజలు గుర్తుతెచ్చుకుంటున్నారు.